

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 16, డిసెంబర్ 2023 | 16 పేజీలు


## లింగ నిర్ధారణ పరిక్షలు...
# చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



8లో...

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఆసుపత్రుల్లో, స్కానింగ్ సెంటర్లల్లో లింగ నిర్ధారణ చర్యలు చేపట్టిన వారిపై చేయించా లని యత్నించిన వారిపై చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో గర్భ ధారణ పూర్వ గర్భస్థ పిండ (లింగనిర్ధారణ) పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా



వివరాలు 2లో..

# పేదోడి బియ్యం..... పక్కదారి

- లబ్ధిదారుల నుండే బియ్యం కొనుగోలు..
- దళారులతో కలిసి అక్రమ వ్యాపారం..
- గప్‌చుప్‌గా మహారాష్ట్రకు తరలింపు
- రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో అమ్మకాలు
- పట్టించుకోని రెవిన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు

పరకాల- ప్రభాతవార్త:

దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలు పస్తులు ఉండ రాదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా ఉచిత బియ్యాన్ని పంపిణి చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆశయాలకి కొందరు అక్ర మార్కులు తూట్లు పొడు స్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ రూ.లక్షల ఆర్జిస్తు న్నారు. ముఠాగా ఏర్పడి రాత్రి

ఏర్పడి రాత్రి వేళల్లో లారీలు, మినీ వ్యాన్‌లు, ఆటో ట్రాలీలలో పొరుగు రాష్ట్రాలకు, జిల్లా లకు రహా స్యంగా తరళిస్తున్నారు. పేదలు కడుపు నింపేం దుకు ఉచితంగా ప్రభుత్వం పంపిణి చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నది. పరకాలలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతి నెలా రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్న బియ్యాన్ని కొందరు లబ్దిదారుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతర ప్రాంతాలకు తరళిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నప్పటికి ఈ దందాను పూర్తి అరికట్టలేకపోతున్నారు. రేషన్ బియ్యం అక్రమాల్లో డీలర్ల పాత్ర కూడా వెలుగు చూస్తున్నది. కొన్ని చోట్ల డీలర్లే బియ్యం వ్యాపారం చేస్తున్నారు. దళారులుగా మారి బియ్యం దందా చేస్తున్నారు. లబ్ధిదారుల ఇంటింటికి తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. వాటిని పెద్దమొత్తంలో రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. సగటున ప్రతి నెల రూ. లక్షల్లో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుండగా

- అధికారులు ఆలస్యం చేయకుండా పనులు చేపట్టండి
- భక్తుల రద్దీ పెరుగుతున్నందున సౌకర్యాల కల్పన చేయాలి
- ఈ నెల 18న జాతరపై మేడారంలో మంత్రుల సమీక్ష
- ములుగు జిల్లా ఇలా త్రిపాఠి

వివరాలు 2లో..



# ఇక మేడారం పనులపై... దృష్టి పెట్టండి



మేడారం, ప్రభాతవార్త::

ఇక మేడారం పనులపై దృష్టి పెట్టమని ఏ శాఖ అధికారులు కూడా ఆలస్యం చేస్తే బాగోదని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతర పరిసరాల్లో పర్యటించారు. ఇప్పటికి ఎప్పుడో నిధులు మంజూరు కావాల్సి ఉందని, ఎన్నికల నిర్వహణ మూలంగా

## నిబంధనలకు విరుద్ధంగా...... మద్యంషాపులు

2లో..

### గుడి- బడి వద్ద నిషేదం ఉన్నా!




పరకాల- ప్రభాతవార్త:

పరకాల పట్టణంలో ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు నిర్వ హిస్తు న్నారు. ఆయా ప్రాంతాల వాసులు వాటిని తొలగించాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. గుడి(ప్రార్ధన మందిరాలు) బడి ప్రాంతాలకు కనీసం 100 మీటర్ల దూరంలో వైన్ షాపులు ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు ఉన్నాయని పరకాలలోని రెండు వైన్ షాపులు అందుకు విరుద్దంగా నూతనంగా షాపులు ఏర్పాటు చేశారని అంటున్నారు. జాతీయ రహదారి 353 (సీ)పై భూపాలపల్లి రోడ్డు పక్కనే వైన్ షాపు నెలకొల్పారు. ఆషాపుకు కొద్ది దూరంలోనే కనకదుర్గమ్మ గుడి ఉంది. దానికి సమీపంలో ఉన్న ఇంటి నెంబర్ 6-39/1,6-39/2లో ఈ నెల ఒకటిన నూతనంగా వైన్

## 'ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించాలి'



16 పేజీలో...

కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

భారత ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం స్పెషల్ సమ్మరీ రివిజన్ ముసాయిదా ప్రకారం ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు స్పెషల్ సమ్మరీ రివిజన్, ఓటరు నమోదుపై పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల, సంగెం, దామెర, ఆత్మకూరు, గీసుకొండ,

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీలు... ప్రోత్సాహించాలి

-ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16 పేజీలో...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీలు, ప్రజలకు అందుతున్న ప్రజావైద్యంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జిల్లా

# పేదోడి బియ్యం పక్కదారి...!

మొదటి పేజీ తరువాయి

**పౌల్ట్రీ ఫాంలకు విక్రయం....**

సేకరించిన రేషన్ బియ్యాన్ని నూకల పిండిగా మార్చి పౌల్ట్రీఫాంలకు తరలిస్తున్నట్లు సమాచారం. పౌల్ట్రీ సంస్థలకు రేషన్ బియ్యాన్ని రూ.18 నుంచి రూ. 25కు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

**చోద్యం చూస్తున్న పౌరసరఫరాల శాఖ....**

రేషన్ బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ దందాపై ఉక్కుపాదం మోపుతున్నామని పైకి చెబుతున్న పౌరసరఫరాల శాఖ అధికారులు లోపాయికారిగా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. సివిల్ సప్లై అధికారులు, టాస్క్ ఫోర్సు బృందాలు ఎన్నిసార్లు దాడులు చేసి రేషన్ బియ్యం రీసైక్లింగ్‌ను పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. లేని ముసుగులో సాగుతున్న అక్రమ దందాపై అధికారులు దృష్టిపెట్టక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**పాలిషింగ్ చేస్తూ అమ్మకాలు....**

పీడీఎస్ బియ్యంను కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని పాలిషింగ్ చేసి మార్కెట్‌లో బియ్యాన్ని అమ్ముతున్నారు. బియ్యంను పాలిషింగ్ చేసిన తర్వాత వాటిని 25 కిలోల బ్యాగ్‌లో నింపి వాటిని సన్నబియ్యంగా మార్కెట్‌లో అమ్మకాలు చేస్తారు. దీంతో తక్కువ ధరకు బియ్యంను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వివిధ రకాల బియ్యంను అమ్మకాలు చేస్తున్నారు. బియ్యాన్ని గుర్తు పట్టకుండా పాలిష్ చేసి వాటిని బియ్యంలో కలిపి కల్తీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బియ్యం కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేస్తుంటే ఇదే బియ్యాన్ని నూకలుగా మార్చడం మరి కొందరు పిడిఎస్ బియ్యాన్ని పాలిష్ చేయించి బియ్యంలో కలిపి విక్రయిస్తున్నట్లు సమాచారం.

**ప్రజాపంపిణీ వ్యవస్థపై పర్యవేక్షణ కరువు....**

ప్రజాపంపిణీ వ్యవస్థపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల దందా అడ్డులేకుండా పోతుంది. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టకుండా ఎన్ని చర్యలు తీసుకుంటున్న క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. రేషన్ డీలర్లు కొనుగోలు చేసిన బియ్యం క్వింటాళ్ల కొద్దీ దళా రులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కానీ పౌరసరఫరా శాఖ అధికారులు కానీ ఏనాడు రేషన్ షాపులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. రేషన్ డీలర్లు బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చూసేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ యంత్రాలు తీసుకువచ్చింది. అయినా కూడా వారి దందా మాత్రం ఆగడం లేదు. వేలిముద్రలు వేసి బియ్యాన్ని తీసుకోవాల్సిన వినియోగదారులు అక్కడే డీలర్లకు విక్రయిస్తున్నారు. ప్రతి నెల 5వ తేది నుండి 20వ తేది వరకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్న కొంత మంది డీలర్లు వారం రోజులు మాత్రమే పంపిణీ చేస్తున్నారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

**ఇతర రాష్ట్రాలకు....**

పీడీఎస్ బియ్యాన్ని వరకాల నుంచి భూపాలపల్లి నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న మహారాష్ట్రకు వ్యాపారులు సరఫరా చేస్తారు. పక్క రాష్ట్రానికి ఇక్కడి నుంచి దూరం తక్కువగా ఉండడం, పోలీసులను అధికారులను మేనేజ్ చేయడంతో ఈ దందా ఇష్టారాజ్యంగా సాగుతోంది. వరకాల నియోజకవర్గంలోని సరిహద్దు ప్రాంతంలో పకడ్బందీగా నిఘాపెడితే అక్రమ దందాను అరికట్టవచ్చని ప్రజలు అంటున్నారు.

# ఇక మేడారం పనులపై దృష్టి పెట్టండి..!

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు, అధికారులు విధుల నిర్వహణ పోయినందువల్ల జాతర పనులు వెనుకపడి పోయాయన్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మేడారంపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతిపాదనలు ఇది వరకే పంపిన ప్రకారంగా ఫైళ్ళు దగ్గర ఉంచుకుని పనుల వద్దకు వెళ్ళండి. పనులు చేపట్టి ప్రారంభించి భక్తులకు





అనుగుణంగా చేపట్టాల న్నారు. భక్తులు ఎక్కువగా పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు. అంతర్గత రోడ్ల మరమ్మత్తు, జంపన్నవాగుల నల్లాల పనులు దేవాదాయ శాఖ అధికారులు, కూలిన కళ్యాణ కట్టల నిర్మాణం పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులందరూ పాత వాళ్లే అయినందున ఇబ్బందులు ఏమీ తలెత్తవన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు.

**-ఐటిడిఏ అధికారులు కూడా మేడారంలోనే ఉంటారు**

జాతర పనుల్లో బాగంగా ఐటిడిఏ అధికారులు అంతా మేడారంలోనే సగ భాగం పనులను చూసుకుంటారని తెలిపారు. భక్తుల రద్దీ పెరిగినందున ఎప్పటికప్పుడు పనులు వేగం చేయాల్సి ఉంటుంది. గతంలో జరిగినట్లు కాకుండా వచ్చే ఫిబ్రవరిలో జరిగే మహాజాతర ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. కాబట్టి అధికారులు ఏమర పాటు ఉండకూడదు. అధికారులంతా స్థానికంగా ఉంటారు. కాబట్టి ఇబ్బందులు ఏమీ ఏర్పడవని ఒక్కొక్కరోజు ఒక్కొక్క పని ప్రారంభించండి. ఐటిడిఏ పీవో కూడా పరిశీలన చేస్తారు. సీనియర్ అధికారులు అనుభవజ్ఞులు అయినందున అధికారులు పనుల వద్ద ఖచ్చితంగా ఉండాలి. మంత్రులు పనులపై దృష్టి పెడతారని తెలిపారు. ఏ మాత్రం లోటుపాట్లు జరిగినా మీకే ఇబ్బందులు ఉంటాయి.

**-18న జాతరపై మంత్రుల సమీక్ష ఉంటుంది**

ఈ నెల 18వ తారీఖున ఇద్దరు మంత్రులు వస్తున్నారని, జాతరపై సమీక్ష నిర్వహిస్తారని అన్ని శాఖల అధికారులు చేపట్టిన పనులకు సంబంధించిన ఫైళ్ళు వెమ్మటి తీసుకురావాలి. గతంలో మాదిరిగానే విషయం అడిగినా నాపై అధికారులు రాలేదు .. వాళ్ళకు తెలియజేస్తాను .. అనేది లేకుండా మంజూరైన నిధులెన్ని ఎక్కడెక్కడ చేపడతారో సమీక్షల్లోనే సమాధానం ఉంటుంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మరికొందరు మంత్రులు పనులపై శ్రద్ధ చూపుతారు. ఏమైనా తేడాలు వస్తే వారికే ఇబ్బంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సీనియర్ అధికారి శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌కుమార్, డీపీవో వెంకయ్య, ఎమ్మార్వో తోట రవీందర్, బీఆర్‌డీఈ రవీందర్, ఆర్ఐ సునీల్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్‌కుమార్, రెవెన్యూ అధికారి గొప్ప సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యంషాపులు..!

మొదటి పేజీ తరువాయి

నూతనంగా వైన్ షాపు ప్రారంభమైందని మహిళా మండలి అధ్యక్షురాలు బండారు రాస్తా ఈ మేరకు సంఘ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆలయానికి మహిళల పట్ల తాగుబోతులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే వెల్లంపల్లి రహదారిలో ఐటిఐ కళాశాల ఉంది. దానికి సమీపంలోని నూతన వైన్ షాపును తెరవడం పట్ల జనం అసహనానికి గురి అవుతున్నట్లు తెలిపారు. ఐటిఐకు వెళ్తున్న వారిని ఉద్దేశించి కామెంట్లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతంలోనే ఒక సినిమా థియేటర్ ఉంటుంది. ఆ జనంతో పాటు వైన్ షాపులతో తగిన మద్యపాన ప్రియులు నాన్న విధాలుగా కామెంట్లు చేస్తున్నారని అంటున్నారు. డ్రాలో గెలుపొందిన షాపులను నిబంధనలను అనుసరించి నిర్వహించుకునే ఆదేశాలను ఎక్సైజ్ అధికారులు తుంగలో తొక్కారని పలువురు విమర్శిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్‌షాపులకు చరమగీతం పాడాలని చూస్తుంటే ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిబంధనలకు తిలోదకాల్చి అడ్డు అదుపు లేకుండా అనుమతులు ఇచ్చారని జనం ఆరోపిస్తున్నారు.



## ముఖ్యమంత్రిని కలసిన నెహ్రూనాయక్

పెద్దవంగర,డిసెంబర్15,(ప్రభాతవార్త)



హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెహ్రూనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రునాయక్, జాటోతు నెహ్రూనాయక్, ఏఐసిసి మెంబర్ డాక్టర్ పులి అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆలయ పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోరా...

**- క్యూలైన్లను పరిశీలించిన బిజెపి నాయకులు**

వేములవాడ ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో దుర్గంధం వెదజల్లుతొందని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాజన్న ఆలయ క్యూలైన్లు చెరువు ప్రాంతాలను బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పారిశుద్ధ్యం పడకేసిందని శానిటేషన్ విభాగం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రావణంలో వేలాది మంది భక్తులు స్వామివారి దర్శించుకునేందుకు వస్తారని వారి మనోభావాలు దెబ్బతీయకుండా చూసే బాధ్యత ఆలయ అధికారులపై లేదా అని ప్రశ్నించారు. దేవాలయ అధికారులు పూర్తిగా దాయం పైన దృష్టి సారించారని భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. ఆలయంలోపల ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, బిజెపి నేతలు అన్నారం శ్రీనివాస్, సంటి మహేష్ పాల్గొన్నారు.

## సంస్కృత పాఠశాలలో ఘనంగా విశ్వ సంస్కృత బాషా దినోత్సవం

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని సంస్కృత పాఠశాలలో సోమవారం శ్రావణ రాఖీపౌర్ణమి పురస్కరించుకుని విశ్వ సంస్కృత బాషా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాలను సోమవారం నుంచి ఆదివారం వరకు నిర్వహిస్తామని తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో పాటు కవిత్వం, తర్కం, వ్యాకరణం, తత్వం, గణితం, ఖగోళం వంటి శాస్త్ర సాంకేతిక అంశాలన్నీ సంస్కృత సాహిత్యంలో పొందుపరచబడినవేనని అన్నారు. నేటి ఆదునిక విజ్ఞానానికి సంస్కృత సాహిత్యం గొప్ప బాండాగారం అని పేర్కొన్నారు. కాబట్టి సంస్కృత బాష గొప్పతనం, ఆ సాహిత్యంలో ఉత్తమ విలువలను అందరికి తెలియజేసేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. నేటి ఆదునిక సాంకేతిక సమాజంలో ఉత్తమ పౌరుల అవశ్యకత ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు డాక్టర్ చందా ప్రకాష్, భక్తియార్, డాక్టర్ నందవేని తిరుపతి, ఉపాధ్యాయులు నాగజ్యోతి, తిగుళ్ల శ్రీకాంత్, నాగరాజు, సుమలత, శ్రీలత, తిరుపతి రెడ్డి, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇల్లు దగ్ధం

**రేగొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని పోనగల్లు గ్రామంలో జరిగింది. గ్రామస్థుల సమాచారం మేరకు సంఘటన వివరాల మేరకు..గ్రామానికి చెందిన నాంపల్లి సుధాకర్ శుక్రవారం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు ఇంట్లో ఉన్న కరెంట్ షాక్ సర్క్యూట్ జరిగి ఇంటికి నిప్పంటుకుంది. చుటు పక్కల వారు గమనించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే మంటలు ఎగిసిపడి ఇల్లు పూర్తిగా దగ్ధం అయిందని గ్రామస్థులు తెలిపారు. ఇంట్లో ఉన్న వస్తు సామాగ్రితో పాటు లక్ష 20వేల రూపాయలు మంటల్లో కాలి బూడిద అయ్యాయయని బాధితుడు రోదిస్తూ తెలిపారు. మొత్తం 5లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్



ఇల్లు నిర్మించి ఇవ్వాలని, తక్షణ ఆర్థిక సహాయం చేయాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

# పోలీస్ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**గార్ల, డిసెంబర్15 ప్రభాతవార్త:**

వరంగల్‌లో పోలీస్ అదనపు ఎస్పిగా విధులు నిర్వర్తిస్తున్న రాగ్య నాయక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల పరిధి అంజ నాపురం గ్రామానికి చెందిన యువతి తేజావత్ శృతిబాయ్ తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆవేధనతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు రాగ్యనాయక్ పెద్దకుమారుడు శంకర్‌తో గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, తన భర్త శంకర్ కొద్దినెలలు తనతో కాపురం చేసి తదుపరి నుండి తనభర్త లండన్‌వెళ్ళాలని 50లక్షలు అదనపు కట్నం తేవాలని వేదింపులు, ఛీడగించుకోవడం మొదలుపెట్టారని తెలిపింది. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు చేయడం జరిగిందని, అయినా అదేపనిగా వేదింపులకు గురిచేస్తు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకునేలా కుట్రలు పన్నారని ఆమే ఆరోపించారు. గృహనిర్భందం, వేధింపులకు గురిచేస్తుండగా మహబూబాబాద్ పట్టణ పోలీస్ అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసినా మార్పు రాకపోయే సరికే గార్ల పోలీస స్టేషన్‌లో ఈనెల6న ఫిర్యాదు చేయడం జరిగిందని పెర్కోన్నారు. వీటన్నింటికి కారణం నాభర్త శంకర్ తండ్రి రాగ్యనాయక్ అని ఒక పోలీస్ అధికారి అయిఉండి న్యాయం చేయాల్సింది పోయి కుట్రలకు పాల్పడి అన్యాయంనకు పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ఈసందర్బంగా ఆమే సంబందిత అధికారులను



కోరారు. శృతి తల్లిదండ్రులు చిలకబాబు, రూపాబాయి, ఆమే వెంట ఉన్నారు.

## గీతా కార్మికుడికి గాయాలు



**పరకాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూలం శ్రీనివాస్ కులవృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి ప్రమాధవశాత్తు కాలుజారి క్రింద పడడంతో తీవ్ర గాయాలు పాలు కాగా ఎడమచేయి విరిగింది. తోటి గీత కార్మికులు పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. కులవృత్తిని జీవనోపాధిగా ఎంచుకొని కుటుంబాన్ని పోషించుకున్న దూలం శ్రీనివాస్ చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన దూలం శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని నాగారం గ్రామ గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు ఏరుకొండ సంతోషం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ నాయకులు సంబరాలు



**పెగడపల్లి – ప్రభాతవార్త :**

ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ప్రభుత్వ విప్ నియమించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడళిలో టపాకాయాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఏడూమోటలపల్లి సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం అనీల్ గౌడ్, నాయకులు ఆకుల విష్ణు, కడారి తిరుపతి, గంద్ర వెంకట్ రావు, చెట్ల కిషన్, కొండ మధుసూధన్ రెడ్డి, లైశెట్టి తిరుపతి, నాంపెల్లి, జీల రాకేష్ యాదవ్, కుంచె రాజేంధర్, మెతుకు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్‌కు రంగం సిద్ధం

**-- మండల కేంద్రానికి చేరుకోనున్న సోషల్ ఆడిట్ సిబ్బంది**

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం కింద జరిగిన పనులకు సోషల్ ఆడిట్ జరగనుంది. త్వరలోనే సోషల్ ఆడిట్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకొనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. గ్రామాలలో గత సంవత్సరం నుండి జరిగిన అభివృద్ధి పనులకు సుమారు ఆరు నుండి ఏడు కోట్ల రూపాయల లెక్క తేలనుంది.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ పట్టణానికి చెందిన వడ్నాల వంశీకృష్ణ శుక్రవారం మృతిచెందాడు. పది రోజుల క్రితం వంశీకృష్ణ కారు నడుపుకుంటూ పట్టణంలోని పెట్రోల్ బంక్ సమీపంలో డీసీఎంకు డీకొట్టాడు. దీంతో అతనికి తల, ముఖం భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరళించగా కోమాలోకి పోయాడు. చికిత్స పొందుతూనే శుక్రవారం మధ్యాహ్నం మృతిచెందాడు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తూ యూత్‌లీడర్‌గా ఎదిగిన వంశీకృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేసి శాసనసభల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వంశీకృష్ణ పలువురి యువకులతో కలివిడిగా ఉండేవాడు అతని మృతిపట్ల పలువురు యువకులు సంతాపం వ్యక్తం చేశారు.

## మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్



**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రెండవ సారి విజయం సాధించిన సందర్భంగా శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కత్తి కిరణ్, గజ్జి రాజు, గొడిశాల సురేష్, భూక్య ప్రవీణ్‌రాథోడ్‌లు ఉన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి చేరుకున్న అఘోరాలు



**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఉత్తర భారతదేశం నుండి దేవాలయాల సందర్శణలో భాగంగా పాదయాత్ర చేసుకుంటూ ఐదుగురు అఘోరాలు శుక్రవారం పట్టణంలోని అయ్యప్ప దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పవిత్ర దేవాలయాలను సందర్శించాలనే లక్ష్యంతో పాదయాత్ర చేపట్టామని ఇందులో భాగంగా ఉత్తరభారత దేశంలోని పలు దేవాలయాలు సందర్శించుకుంటూ దక్షిణ భారతదేశంలో ఉన్న ముఖ్యమైన దేవాలయాల్లో వేములవాడ, భద్రాచలంతో పాటు తిరుపతి, అహోబిలం లాంటి దేవాలయాలు సందర్శిస్తామని తెలిపారు.




# ప్రగతి పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ




**మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలో జడ్పీ సీఈఓ ఎల్.విజయలక్ష్మీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈమేరకు కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో ఉపాధిహామీ పథకం పనులపై సమీక్ష జరిపి ప్రతి గ్రామంలో రోజు 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని చెప్పారు. కూలీలకు వెంటనే కూలీ డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు కొరకు తెచ్చిన ఎర్రమట్టిలో ఎరువులు వేసి మిశ్రమం తయారు చేసి రెండు మూడు రోజుల్లో బ్యాగులలో నింపాలని సూచించారు. అనంతరం బోర్లగూడెం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీ స్థలాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, వనసేవక్‌లకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వెంటనే బ్యాగ్‌లలో ఎర్రమట్టి నింపాలని ఆదేశించారు. అనంతరం పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. విద్యార్థులకు డ్రెస్‌లు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. వారివెంట యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఏపిఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప మహపడి పూజలో పాల్గొన్న శ్రీనుబాబు

**-రంగనాయక దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు**

**-ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలి.. -శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**



**మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలోని రంగనాయక స్వామి దేవాలయంలో డిసిసి ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ ఛైర్మన్ మోత్కూరి రవి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిర్వహించిన భిక్ష కార్యక్రమంలో శ్రీపాత ట్రస్ట్ ఛైర్మన్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాముల తో కలిసి భిక్ష చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీటీసీ లింగమళ్ల శారధ-దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, వైస్ ఎంపిపి గంట ఉమా-దేవేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు వంశీ రాజ్, కో-ఆఫ్ మెంబర్ నజీర్‌ఖాన్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్, ముక్కెర రాజమల్లు, మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బౌత్ రాజేందర్, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, నాయకులు తాటి లచ్చయ్య, లింగమల్ల రాజయ్య, రూబీన్, సుగుణాకర్ రావు, కండెల వినయ్, అజయ్, సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూషి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

**-మహాముత్తారం టిజిబి మేనేజర్ సంతోష్ -మహాముత్తారంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు**



**మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహాముత్తారం శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కర్నూల్ కళాజాత వారిచే బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై క్రాప్ లోన్ పొదుపులోన్ హౌసింగ్‌లోన్ ఎడ్యుకేషన్‌లోన్ గోల్డ్‌లోన్ రుణమాఫీలపై , ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్షభీమా యెజాన ప్రధాం మంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ ఫెన్షన్ యోజన నగదురహిత లావీదేవీలపై సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలని ప్రజలకు అర్థమైనటువంటి రూపకంగా మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా కళాజాత బృందం వారు తెలియజేశారు. ఈకార్యక్రమాలకు బ్యాంకు మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ రోహన్, అకౌంటెంట్ సాయిరాం, క్యాషియర్ లక్ష్మణ్, స్కూల్ హెడ్ మాస్టర్ మౌలానా, స్కూల్ ఉపాధ్యాయులు, కళాజాత బృందం సభ్యులు మెజీషియన్ రాఘవేంద్ర, డప్పు ప్లేయర్ తేజ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుబంధు దరఖాస్తుల స్వీకరణ..

**-నూతన పట్టదారులకు అవకాశం**

**-మండల వ్యవసాయాధికారి అత్తే సుధాకర్**

**మల్హర్‌రావు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలో కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చి, అసైన్డ్ ధరణీలో డిఎస్‌లో నమోదు అయిన రైతులు యాసంగి రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అత్తే సుధాకర్ తెలిపారు. ఇంతకముందు రైతుబంధు వచ్చిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, కేవలం నూతనంగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు మాత్రమే దరఖాస్తు ఫారం నింపి దానికి పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ జత చేసి క్లస్టర్ ఏఈఓలకు ఇవ్వాలనిోరారు.

## ధాన్యం ధరలు పైపైకి..

**-తరుగు బాధ తప్పిందని ఆనందంలో రైతులు**



**మల్హర్‌రావు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఎప్పుడూ లేని విధంగా వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను మించి ధరలు పెరుగుతూపోవడంతో మండల రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. గడిచిన వానకాలంలో మండలంలో సుమారు 15,300ఎకరాలలో వరిసాగు చేయడం జరిగింది. సాగుకు ముందు మిల్లర్ అసోసియేషన్ సభ్యులు విస్తృతంగా దొడ్డు రకం వరి వద్దు అని సన్న రకాలు సాగు చేయాలని ప్రచారం చేశారు. దీంతో మండల రైతులు సన్నరకం వైపు మొగ్గు చూపారు. దిగుబడి దొడ్డు రకంతో పోల్చుకుంటే కొంత తగ్గినగానీ ప్రస్తుతం సన్నరకం వరి ధాన్యానికి 2500నుంచి పైకి ధరలు రావడంతో కొనుగోలు కేంద్రాలలో నిరీక్షించవలసిన అవసరం లేకుండా ఎలాంటి తరుగు లేకుండా ప్రయివేటు వ్యాపారులు పోటీ పడుతూ కొనుగోలు చేయడంతో వరి రైతులో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వరి ధాన్యానికి మరింత ధర పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**మల్హర్‌రావు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మండలంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దతూండ్ల,, అడువిలపల్లి గ్రామాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య, సర్పంచ్‌లు ఇనుముల విజయ-నాగేశ్వరరావు, రాజు నాయక్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్ధతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తుందని తెలిపారు. రైతులు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు, సోసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ

**మహాముత్తారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలం లోని మీనాజీపేట, గండికా మారం, గొల్లపల్లి గ్రామాలకు చెందిన నేరెళ్ల చిన్నరాజు, నేరెళ్ల స్వరూప, గోగు శ్రీనివాస్, మేకల సమ్మక్క, తడండ్ల సమ్మక్కలు ఇటీవలె పలు అనారోగ్య కారణాల వల్ల మరణించారు. కాగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న గాదం నరేందర్‌ను పరామర్శించారు. ఈ పరామర్శలో వారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హన్మకొండలో.. భూకబ్జాలపై అధికారుల నజారేది..?

- ఎమ్మెల్యే నాయిని గారు జర దేఖో...!
- వార్త వరుస కథనాలపై ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా
- అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడంపై పలు అనుమానాలు
- కబ్జాలై కలెక్టర్‌ను కలువనున్న నగరవాసులు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
హన్మకొండ నగరం నడిబొడ్డున కోట్ల రూపాయల విలువైన భూములను, గుట్టలను భూ బకాసురులు మింగేస్తూ రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికి అరికట్టాల్సి న అధికారులు స్పందించకపోవడంతో అధికారుల తీరు పట్ల హన్మకొండ నగర వాసులు మండిపడుతున్నారు. భూకబ్జాల వ్యవహారాన్ని వార్త వరుస కథనాలు ప్రచురించగా హన్మకొండ ఆర్డీవో క్రింది స్థాయి అధికారులకు కబ్జా స్థలాలు పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది. హన్మకొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 964లో ఉన్న హంటర్ రోడ్డు మేయిన్‌రోడ్డులో గల ప్రభుత్వ గుట్ట స్థలాలను తొలుస్తూ కబ్జాదారులు నిర్మాణాల పరంపర కొనసాగిస్తూ కమర్షియల్ షెడ్లు నిర్మిస్తున్నప్పటికి వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని నగర ప్రజలు బాహాటంగానే విమర్శి స్తున్నారు. కోట్ల రూపాయల విలువైన సుమారు వెయ్యి గజాలకు పైగా ఆక్రమణకు గురికాగా దాని విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని ఈ కబ్జాల వెనుక ఉన్న పెద్దలెవరో తేలాల్సి ఉందని ప్రజలు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం పట్ల నగర వాసులు ద్వజమెత్తుతు న్నారు. కాగా కూడా కార్పొరేషనల్ అధికారులు బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టి నప్పటికి అటు కన్నెత్తి చూడక పోవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తుంది. కాగా నూతనంగా రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జాలకు తావులేదని సీఎం రేవ ంత్‌రెడ్డి ప్రకటించగా వారిని స్ఫూర్తిగా తీసుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం ట్రై సిటిలో కబ్జాలు భూకబ్జాలు జరుగనివ్వనని కబ్జాదారులకు నెల రోజులు సమయం ఇస్తున్నానని అక్రమణ భూములను వదిలివేయాలని పత్రికా ముఖంగా తెలిపిన విషయం విధితమే. అయినప్పటికి కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది. దీని వెనుకాల ఓ మాజీ ప్రస్తుత కార్పొరేటర్ల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుత అధికార పార్టీ [illegible] సహకరిస్తున్నారా...? ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ నేతలు సహకరి స్తున్నారా..? తేలాల్సి ఉందని పలువురు పేర్కొంటున్నారు.

**ఎమ్మెల్యే నాయిని గారు.. జర దేఖో...**
కాగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గారు జర హంటర్ జూపార్కు ఎదురుగా గుట్టలు తొలచి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టి కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్న భూ అక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని విలువైన ప్రభుత్వ గుట్ట స్థలాలను కాపాడాలని హన్మకొండ నగర ప్రజలు ఎమ్మెల్యే నాయినిని కోరుతున్నారు. అదేవిధంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ నగర కమీషనర్ సైతం విలువైన స్థలాలను కాజేస్తున్న కబ్జాదారులపై ఫోకస్ పెట్టాలని ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని రెవినూన ఉన్నతాధికారులు సైతం సర్వే చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని హన్మకొండ నగర ప్రజలు కోరుతున్నారు.




## ప్రయాణికు లేక నిరీక్షిస్తున్న ఆటో వాలాలు

**అగమ్యగోచరంగా ఆటోవాలాల బ్రతుకులు**






**ప్రభాతవార్త- సుబేదారి:**
హనుకొండ అదాల సెంటర్లోని ఆటో డ్రైవర్లని కదిలిస్తే ప్రభుత్వం మొట్టమొదటిసారిగా నెలకొల్పిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందించే ఉచిత ప్రయాణం వల్ల గిరాకీలు ఉండడం లేదని ఆటోడ్రైవర్ల బ్రతుకులు ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని ఆటో ఫైనాన్సర్ల యొక్క ఒత్తిళ్ల పెరిగాయని రోజువారి ఖర్చులకు కూడా దొరకడం లేదని ఇల్లు గడవడం లేదని చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని వెంటనే ప్రభుత్వం ఆటోవాలాల గురించి ఆలోచించి జీవన బృతి పెంచే విధంగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇలాగైతే వ్యాపారులు చేసేదెలా..?



**పరకాల- ప్రభాతవార్త:**
పరకాల పట్టణంలోని మెయిన్ రోడ్డులోని తమ దుఖాణాల ముందుద్విచక్రవాహనాలు, ఆటోలను ఉంచి ప్రయాణికులను ఎక్కించుకో వడం వల్ల తమ వ్యాపారాలు సరిగ్గా సాగడం లేదని పట్టణంలోని కొన్ని కూడాళ్లలోని వ్యాపారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఆర్టీసి బస్టాండ్, జయాథియేటర్ రోడ్డులో వెల్లంపల్లి రోడ్డులో హుజురాబాద్ రోడ్డులో ఆటోలు ఒకదాని తర్వాత ఒకటి వస్తూపోతూ నిలిచి ఉండటం వల్ల తమ వ్యాపార దుకాణాల్లోకి వినియోగదారులు రాలేకపోతున్నారని పేర్కొనాన్నరు. ఇదే సమ యంలో ఆటోవాలాలు కూడా పట్టణంలోని తమకు పార్కింగ్ స్టాండ్లకు స్థలాలు చూపిం చాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. పోలీసులు కూడా అటు వ్యాపారుల సమస్యలను... ఇటు ఆటోవాలాల సమస్యలను సమాన దృష్టితో పరిష్కరించాల్సి ఉంది. బస్టాండ్, వెల్లంపల్లి రోడ్డులోనూ... జయాథియేటర్ రోడ్డులోనూ ట్రాఫిక్ రద్దీగా ఉన్న సమయంలో కూడా రోడ్లు చెంత ఆటోలను ఆపి ప్రయాణికులకు ఎక్కించుకునేటప్పుడు ట్రాఫిక్ తీవ్రత మరింత జటిలమవుతోంది. పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు మరింత ఎక్కువవుతున్నాయి. పైన పేర్కొన్న మూడు ప్రాంతాల్లో హోంగార్డులు ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్నా ట్రాఫిక్ పరంగా రద్దీగా ఉండే ఆ రోడ్లలో ఆటోలు ఆపుతున్న దానిపై మాత్రం సీరియస్‌గా దృష్టి పెట్టలేకపోతున్నారు. ఏమీ చేయలేక వ్యాపారులు అచేతనులై మౌనంగా ఉండిపోతున్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసిన స్టేట్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్



**ప్రభాతవార్త- సుబేదారి:**
ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఎటక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పంచలోహ ఉత్సావ విగ్రహం బహూకరణ

**పరకాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
షష్టి జాతరను పురస్కరించుకొని పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి- వాణి దంపతులు, కుమార్తెలు రచనరెడ్డి నిఖిల రెడ్డిలు సుమారు రూ. 4లక్షల విలువ చేసే పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని శుక్రవారం భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయానికి బహూకరించారు. ఆలయ మండపంలో ఉత్సవ మూర్తులకు దాన్య, జల, పుష్ప ఆదివాసాల అనంతరం పంచామృత అభిషేకాలు, విశేషపూజలు జరిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చందుపట్ల రమణారెడ్డి, ఆలయ అర్చకులు కోమాల్లపల్లి నాగభూషణశర్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## యువకుడిపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులు అరెస్టు




**ప్రభాతవార్త- బాలసముద్రం:**
ఈ నెల 5వ తేదిని వరంగల్ కాశిబుగ్గ శాంతినగర్‌కు చెందిన రాకేష్ అనే యువకుడిపై దాడి చేసిన వారిపై అరెస్టు చేసినట్లు ఏసీపీ బోనాల కిషన్ తెలిపారు. వరంగల్ కాశిబుగ్గ శాంతినగర్‌కు చెందిన రాకేష్ అనే యువకుడిపై గరీబ్‌నగర్‌కు చెందిన శ్రీధర్, బన్నీ, ప్రవీణ్ అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేసి అతనిపై ఉన్న బంగారు గొలుసు, ఉంగరాలను, డబ్బును దోచుకున్నారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న యువకుడిని గమణించిన స్థానికులు వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. దీంతో ఈ నెల 12న రాకేష్ మృతిచెందినట్లు మృతి కారమైన ఈ ముగ్గురిని పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# మంత్రి సీక్కతోనే ములుగు జిల్లా అభివృద్ధి

**సీతక్క మంత్రి కావడం మనందరి అదృష్టం**
**కరోనా సమయంలో పేదలకు అండగా నిలిచింది**
**కాంగ్రెస్ పాలన లోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి**
**కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**



**వెంకటాపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఇన్నేళ్లుగా కేసిఆర్ పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అబి.వృద్ధి చెందుతుందని వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్య నారాయణ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాస్ వద్ద శుక్రవారం ఆయన ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు నానా అవస్థలు పడ్డారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీకి నష్టం జరుగుతదని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని ఆయన తెలిపారు. ములుగు ఎమ్మెల్యేగా సీతక్క ప్రతి పక్షంలో తనవంతు పాత్ర పోషించి కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేశారని అన్నారు. దమ్మున్న నాయకురాలని, నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన మహోన్నత నాయకురాలని ఆయన కొనియాడారు. ములుగు ప్రాంతం అన్ని రకాలుగా వెనుకబడిందని, ప్రత్యేక రాష్ట్రంలోనైనా అభివృద్ధి చెందుతుందని అనుకుంటే అది సాధ్యం కాలేదని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయకపోవడం, నిరుద్యోగులకు ఉపాధి లేకపోవడం, రైతు ఆత్మహత్యలు వంటి సమస్యలతో రాష్ట్రం అల్లకల్లోలం అయిందని సూర్య నారాయణ అన్నారు. కరోనా సమయంలో ములుగు జిల్లాలో ఆదివాసీ గిరిజనులు, నిరుపేదలు, అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంత్రి సీతక్క నెత్తిన నిత్యావసర వస్తువులు మూటలు పెట్టుకొని వాగులు వంకలు దాటుతూ, కొండలు కోనలు ఎక్కుతూ ప్రజల వద్దకెళ్లి సరుకులు, దుస్తులు అందజేసి ఆదుకుందని ఆయన పేర్కొన్నారు.

## టీఎన్జీవోస్ ములుగు అధ్యక్షుడిగా యుగందర్ రెడ్డి

కార్యదర్శిగా టి. ప్రదీప్, కోశాధికారిగా సౌమ్యరెడ్డి
ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
టీఎన్జీవోస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు



**ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు ఆధ్వ ర్యంలో ములుగు యూనిట్ ఎన్నిక శుక్రవారం నిర్వహి ంచడం జరిగింది. యూనిట్ అధ్యక్షుడిగా కె. యుగెందర్ రెడ్డి, కార్యదర్శిగా టి. ప్రదీప్, కోశాధికారిగా ఎస్. సౌమ్య రెడ్డి, వైస్ ప్రసిడెంట్ గా కె. శంకర్, జాయింట్ సెక్రటరీగా డి. స్రవంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రఘు ప్రసాద్, పబ్లిసిటీ సెక్రటరీగా బి. మహేష్, ఈసీ సభ్యులుగా ఎస్. శంకర్, డి. రవళి లను ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాలు నాయక్, వైస్ ప్రసిడెంట్ కుమార స్వామి, ములుగు మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం. చైతన్య, రవీందర్, సునీల్, శ్రీనివాస్, స్వామి, యశ్వంత్, అమర్, సురేష్, అనూష, స్నేహ, జయ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి పోలు రాజు మాట్లాడుతూ నూతన కమిటీ ఉద్యోగుల సమస్యల పరిషా ్కరానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కాగా ములుగు యూనిట్ టీఎన్జీవోస్ ఎలక్షన్ ఆఫీసర్ గా రాజేశ ్వర్ రావు వ్యవహరించారు.

## ప్రజల రవాణా సౌకర్యం పట్టించుకున్న మంత్రి సీతక్క

బస్సు సౌకర్యం కల్పించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి మనస్ఫూర్తి కృతజ్ఞతలు



**ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** బస్సు సౌకర్యం కావాలని అడిగిన వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న పలువురు గ్రామస్థుల విన్నపం స్వీకరించిన సీతక్క వెంటనే ఫోన్ ద్వారా పరకాల డిపో మేనేజర్ కు పరకాల నుండి చెన్నాపూర్, గోరికొత్తపల్లి, అబ్బాపూర్, ములుగు కు బస్సు పునరుద్ధరించాలని ఆదేశించడంతో బస్సు సౌకర్యం కల్పించారు. అడిగిన వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి సీతక్క సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ ఆధ్వర్యంలో గ్రామస్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నాయకులు ఎరుబాటి పాపారావు, బాదం ప్రవీణ్, మాజీ సర్పంచ్ కైరి మొగిలి, నల్లెల ఆనందం, తప్పట్ల మొగిలి, గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ బిక్షపతి, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# పేదలంటే సీతక్కకు ప్రాణం..

**సీతక్క మంత్రి కావడం ప్రజల అదృష్టం**
**మంత్రి సీతక్కతోనే ములుగు ప్రాంతాభివృద్ధి**
**కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ.సుక్రు**



**ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** డా. దనసరి అనసూయ సీతక్క ములుగు ఎమ్మెల్యేగా గెలుపొంది పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టడం ములుగు ప్రజల అదృష్టమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. సుక్రు అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన శుక్రవారం ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ నిరుపేదలంటే సీతక్కకు ప్రాణమని ఆయన తెలిపారు. కేసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనలో సీతక్క ఎన్నో పోరాటాలు చేసి, కా ంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడిందని ఆయన అన్నారు. నిరంతం ప్రజల మధ్య తిరుగుతూ నేనున్నానని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నదని ఆయన తెలిపారు. సీతక్కపై బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన, ఆమె ెగలు ంఎ ్ు న ు ఎదు ర్కొ న లే క పో యారని సుక్రు పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఇన్ని రోజులు ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ఆమె మంత్రిగా పరిష్కరించి, అభివృద్ధి చేస్తారని వివరించారు. కరోనా సమయంలో సీతక్క ఎంతో కష్టానికి ఓర్చి నా ప్రజలు ఆకలితో అలమటించవద్దని గుట్టలు ఎక్కుతూ, దిగుతూ, వాగులు వంకలు దాటుతూ నెత్తిన నిత్యావసర వస్తువుల మూటలు, బట్టల మూటలు తీసుకెళ్లి ఆదివాసీ గిరిజనులకు, గుత్తి కోయలతో పాటు అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు పంపిణీ చేసిందని ఆయన తెలిపారు. ఈ సందర ్భంగా ఆయన వెంట కిసాన్ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గట్టు మహేందర్, బీసీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు దబ్బెట తిరుపతి, మైనార్టీసెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు అలితాబ్, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు చిలువేరు రవి, ఎస్టీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బిస్కుల తిరుపతి, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## ఐటీ మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన ప్రజాప్రతినిధులు



**గణపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త** అసెంబ్లీలో ఐటీ మంత్రి శ్రీధర్‌బబూ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్‌లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణపురం మండల ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంలు అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో రాష్ట్ర నాయకలు ఎన్ఎస్ఆర్ సంపత్‌రావు, జిల్లా నాయకులు లింగంపల్లి వేణురావు, సీనీయర్ రిటైర్డ్ అధికారి దేవల్ల గురువయ్య, చిట్యాల, రేగొండ, గణపురం మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నరసయ్య, రాజేందర్, వైస్ ఎంపిపి అశోక్, భువనసుందర్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల కార్యదర్శిగా ప్రవీణ్



**మల్హర్‌రావు, డిసెంబర్ 15, ప్రభాతవార్త** మండలకేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పని చేస్తున్న దుప్పటి ప్రవీణ్ జయ ప్రకాష్‌ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల ఆర్థిక కార్యదర్శిగా నియమిస్తున్నట్లు అధ్యక్షులు బరిగెల నారాయణ తెలిపారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల కొరకు వారి అభివృద్ధి కొరకు, తన వంతు కృషి చేస్తానని, నాపట్ల విశ్వాసం ఉంచి నన్నున్న రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణకు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపిపి అశోక్



**గణపురం, డిసెంబర్ 15, ప్రభాతవార్త** ములుగు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను గణపురం మండల వైస్ ఎంపిపి విడిదినేని అశోక్ పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వీరివెంట జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్, తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ప్రగతి పథంలో పయనిస్తుంది

**-జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

**-మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు**



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త: రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క నాయకత్వంలో ములుగు జిల్లా ప్రగతి పథంలో పయనిస్తుందని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంత్రి సీతక్క గురువారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో మంత్రి సీతక్క నివాసంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లాపై సమగ్ర అవగాహనతో గ్రామాల్లో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, తాడ్వాయి సహకార సంఘం అధ్యక్షుడు పులి సంపత్, మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్ము వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బంగారు పల్లెంలో ఆర్థిక వనరులను అప్పగించాం

**-ఆర్‌బిఐ నివేదిక చూడండి..**

**- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఆర్థిక వనరుల అభివృద్ధిలో దేశంలోనే రెండోవ స్థానంలో నిలిచిందని, 10ఏళ్ల కాలంలో కేసిఆర్ ప్రభుత్వం ఎంతో శ్రమించి, సాధించిన ప్రగతి అని, దానికి నిలువెత్తు దర్పణం ఆర్‌బిఐ నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వ నిపుణులు చదివి.. చూడండి అని రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలోని ఆర్థిక వనరులను బంగారు పల్లెంలో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక వనరులలో రెండోవ స్థానంలో నిలిచిందని, ఆ వనరులను రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుని, ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, కోరుకుంటున్నామని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఆర్థిక వనరుల కన్న తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అభివృద్ధి సాదించాము అని చెప్పుకునే గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, తమిళ నాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాల కన్న తెలంగాణ ఆర్థిక వన రుల సాధనలో దేశం లోనే రెండోవ స్థానంలో నిలిచిందని, మొదటి స్థానంలో హర్యానా రాష్ట్రం ఉండగా, తెలంగాణ రెండోవ స్థానంలో నిలిచినట్లు, దేశంలోని 28 రాష్ట్రాల ఆర్థిక వనరుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఆర్‌బిఐ చేసిన విశ్లేషణను విడుదల చేసిందని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదిక ప్రకారంగా సొంతంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 84.02 శాతంతో రెండోవ స్థానంలో నిలిచిందన్నారు. ఒక్క వ్యవసాయ రంగంలోనే నాలుగు వందల శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, దీనితో రాష్ట్ర ఆదాయం మరింత పెరిగిందన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర పప్పు దినుసులు భారీ ఎత్తున తెలంగాణ రైతాంగం పండించడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరగడానికి దోహదపడిందని వినోద్‌కుమార్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్, నీటి సౌకర్యం నిరంతరం ఉండడం ద్వారా వ్యవసాయ

ఉత్పత్తులు ఆశించిన స్థాయికంటే ఎక్కువ శాతం దిగుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో నిరంతరంగా 24గంటల విద్యుత్ సరఫరా వల్ల మూడు షిప్టలలో పరిశ్రమలు పనిచేయడం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఐటి రంగంలోని పరిశ్రమలలో ఎంతో పురోగతిని సాధించామని, తద్వారా రాష్ట్ర ఆదాయం బాగా పెరగడానికి ఈ రంగం దోహదపడిందన్నారు. 2014లో రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 7.778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉండగా, నేడు తెలంగాణ రాష్ట్రంలో 26వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రజాస్వామ్య పరిపాలన అందించిందని వినోద్‌కుమార్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రజలకు మంచి పనులు చేసి, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని దానికి తమ వంతుగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సంపూర్ణ సహాకారాలు అందిస్తామని మాజీ ఎంపి వినోద్‌కుమార్ స్పష్టం చేసారు.

# దేవాలయ అభివృద్ధికి రూ.1లక్ష విరాళం అందజేత



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరేబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి మానకొం దూర్ సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్ సోదరి సాయిశివాని జ్ఞాపకార్థం, సాయిశివాని ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో రూ.1,00,016 రూపాయలను సర్పంచ్ పృథ్వీరాజ్ తల్లిదండ్రులు పద్మారాణియాదగిరి శనివారం దేవాలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. సాయిశివాని ఫౌండేషన్ చైర్మన్ పద్మారాణియాదగిరిని దేవాలయ కమిటీ సభ్యులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విరాళంగా అందజేసిన నగదును దేవాలయ అభివృద్ధికి వినియోగిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రహ్మయ్య, కటుకోజ్వల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ప్రేమ్, నందగిరి నాగాంజనేయులు, నందగిరి బలరాం, నందగిరి రాజేందర్, శాన గొండ ఆంజనేయులు, వనపర్తి వీరబ్రహ్మం, శ్రీరామోజు వెంకటసిద్ధార్థచార్యులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



ఏటూర్‌నాగారం, డిసెంబర్ 14,ప్రభావార్త: విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులు ఎస్ఎస్‌సి లో 10/10 జిపిఎ సాధించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుఉ కృషి చేయాలని డిడి (టిడబ్ల్యూ) అన్నారు. శుక్రవారం హెచ్ఎం, అండ్ హెచ్ డబ్ల్యూవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎస్ఎస్‌సి విద్యార్థులకు 100 రోజుల ప్రోగ్రామ్‌ను అనుస రించాలని, అలాగే ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్పెషల్ మెనూ అందించాలని వారికి సూచించారు. యు.డిఐఎస్ఇ లో పూర్తిగా నమోదైన విద్యార్థులు భౌతికంగా పాఠశాలలో హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంవో రవీంధర్ ఏటిడివో దేశీరామ్, డిప్యూటీ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుడిసియ పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురుకుల పాఠశాలలోని 300 మంది విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, కండ్ల కలక వ్యాధీ, సీజనల్ డిసిజెస్, డ్రై డే మీద అవగాహన విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఆరోగ్య వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ఫర్హాన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, సూపర్‌వైజర్ స్వరూప, ఆరోగ్యశాఖ సిబ్బంది మణెమ్మ, రామకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా ఆపాలని తహశీల్దార్ కు ఫిర్యాదు

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం రెండవ వార్డులో 87 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి పెన్షింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నారని అట్టి నిర్మాణాన్ని ఆపాలని జమ్మికుంట మండల తహశీల్దార్ రజని కి 2వ వార్డు కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి కి ఫిర్యాదు చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన కటంగూరి శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి తన రాజకీయ పలుకుబడితో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అందులో తనకు అనుకూలంగా పెన్షింగ్ బౌండరీ నిర్మాణం చేస్తున్నాడని రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ పెన్షింగ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

# నెల్లూరు దర్గాలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి అభిమాని

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిమాని మానకొండ ్ల జీవించాలని మొక్కు చెల్లించుకున్నాడు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా సుపరిపాలన కొనసాగాలని వేడుకున్నట్లు రాంబాబు తెలిపారు. ఆయన వెంట తడకపెల్లి రాజ్‌కుమార్ ఉన్నారు.

# గుట్టలను మంచుగడ్డల్లా కరిగిస్తున్న భూకబ్జాదారులు

**-సర్వే నెంబర్ 551 ప్రభుత్వ భూమిలో కబ్జాకోరుల ధౌర్జన్యం**
**-25వ వార్డు కౌన్సిలర్ భర్త ధౌర్జన్యాలకు అదుపులేదు**
**-బాంబుల మోతలతో ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు**
**-చోద్యం చూస్తున్న అధికారులు**

*మహబూబాబాద్,డిసెంబర్15,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఉన్న సర్వేనెంబర్ 551లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకోరులు యదేచ్ఛగా ఆక్రమించి గుట్టలను మాయం చేస్తున్నారు. జిల్లాలోని జగన్‌కాలనీలో ఒ కౌన్సిలర్ భర్త తమ ఇష్టానుసారంగా గుట్టలను ఆక్రమించి గుట్టపైకి వెళ్లడానికి స్వయంగా రోడ్లను వేయించు కొని దర్జాగా భూములను కబ్జా చేస్తున్నారు. రోడ్డు వేయడంతో ఇరుప్రక్కల ఉన్న



ఇళ్లు సగానికి పైగా మునిగిపోవడంతో తీవ్ర ఇబ్బందుల పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గత ప్రభుత్వం అండదండలతో యదేచ్ఛగా గుంటకు ఒక్కంటికి రూ.3 నుండి 4లక్షల వరకు విక్రయిస్తున్నారని సమాచారం. వాటిలో ఇప్పటికే కొన్ని నిర్మాణాలు పూర్తికాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించి విక్రయించ డమేంటని కాలనీ వాసులు ప్రశ్నించగా మీ దిక్కుచోట చెప్పుకోండని ఇది నాది అని కాలనీ వాసులను భయ బ్రాంతులకు గురిచేస్తున్నాడు. గుట్టపైన హిందువుల ఆరాధ్యదైవం అయిన గుడిని కూడా తొలగించడం జరిగిందని భక్తులు, కాలనీ వాసులు వాపో తున్నారు. ఇంతా జరుగు తున్నా అధికారులు నోరుమెద పకపో వడంలో ఆంతర్యం ఎంటని ప్రజలు చర్చించు కుంటు న్నారు. గతంలో ప్రముఖ పత్రికల్లో వార్త కథనాలు కూడా వచ్చాయని వాటిని కూడా లెక్కచేయకుండా అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహ రిస్తు న్నారని కాలనీ వాసులు మండి పడుతున్నారు. గుట్టకు బాంబులు పెట్టి పెల్చడంతో కాలనీ వాసులకు రాత్రిపూట నిద్ర లేకుండా జాగారం చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇండ్లకు బీటలు పడు తున్నాయని, ఎటునుండి ఏ రాయి వచ్చి మీద పడుతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసు_న్నారు. నూతన ప్రభుత్వంలోనైనా అధి



కారులు స్పందించి భూకబ్జాకోరులపై ఉక్కుపాదం మోపుతారో లేదో మరికొన్నిరోజులు వేచిచూడాల్సిందే.

# కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలోనైనా మిల్లర్ల కష్టాలు తీరేనా ?

**మిల్లింగ్, ట్రాన్స్‌పోర్టు చార్జీలు అందక అవస్థలు**
**కిరాయి గోదాములతో రైస్ మిల్లర్‌లపై ఆర్థిక భారం**
**మిల్లుల్లో గోదాములు లేక తడిసిపోతున్న ధాన్యం**
**ఎప్పటికప్పుడు సిఎంఆర్ బియ్యం తీసుకోక తిప్పలు**
**సిఎంఆర్ ధాన్యం కాపాడుకోలేక రైస్ మిల్లర్లు అవస్థలు**

*ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఈ ప్రభుత్వంలో నైనా తమ కష్టాలు తీరేనా అని రైస్ మిల్లర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయంలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సిఎంఆర్ మిల్లింగ్ చేసిన మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్టు చార్జీలతో పాటు మిగతా చార్జీలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. దీనితో పాటు రైతుల ద్వారా సెంటర్ల నుండి రైస్ మిల్లులకు వచ్చిన సిఎంఆర్ ధాన్యం నిల్వచేసి కాపాడుకోలేక మిల్లర్లు నానా అవస్థలు పడుతున్నారు. ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 3 వేలకు పైగా రైస్ మిల్లులు ఉండగా అందరి పరిస్థితి ఇలాగే ఉండగా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కాపాడుకోవడానికి విధిలేని పరిస్థితిలో స్థానికంగా ఉండే గోదాముల్లో రెంటల్ చెల్లించి నిల్వ ఉంచుకోవడం జరుగుతుంది. అలాగే ధాన్యం ట్రాన్స్‌పోర్టుకు డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. అటు గోదాములకు కిరాయి చెల్లించడం, ఇటు ట్రాన్స్‌పోర్టు చార్జీలు చెల్లిస్తుండటంతో మిల్లర్లపై అదనంగా ఆర్థిక భారం పడి నష్టపోవాల్సి వస్తుందని మిల్లరు ఆవేదన చెందుతున్నారు. సిఎంఆర్ బియ్యాన్ని ఎప్పటికప్పుడు ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తీసుకుంటే ఈ పరిస్థితి ఉండక మిల్లర్లకు తిప్పలు తప్పేవి. తెలంగాణ రాష్ట్రంలో సుమారు ముప్పయి అయిదు వందల రైస్ మిల్లులు ఉండగా అన్ని మిల్లుల పరిస్థితి ఇలాగే ఉండటంతో పాటు ములుగు జిల్లాలో ఉన్న సుమారు 32 రైస్ మిల్లుల్లో 70 శాతం మిల్లులకు సిఎంఆర్ ధాన్యం నిల్వ చేసేందుకు సరిపడా గోదాములు లేవు. ఉన్న గోదాముల్లో సిఎంఆర్ నుంచి వచ్చిన ధాన్యం నిల్వ ఉంచుకోవడం, ఒక్కో సమయంలో రెండు సీజన్‌ల ధాన్యం నిల్వ చేయాలంటే వారికి కూడా కష్టంగా మారింది. విధిలేని పరిస్థితిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే సిఎంఆర్ ధాన్యంను రైస్ మిల్లు ఆవరణలోనే నెట్‌లు వేసి నిల్వ చేస్తున్నారు. వర్షాల బారి నుండి తట్టుకు నేందుకు వాటిపై టార్పలిన్ కవర్‌లు వేస్తున్నారు. ఈ ఇబ్బందిని అదిగమించాలంటే




ప్రభుత్వమే రైస్ మిల్లుల వద్ద గోదాములు నిర్మించి ఆదుకుంటే బాగుంటుంది. లేకుంటే మిల్లర్లు రైస్ మిల్లుల వద్ద గోదాములు నిర్మించుకునేందుకు 50 శాతం సబ్సిడి ఇచ్చి నిధులు మంజూరు చేస్తే ఇంత నష్టం జరుగది. ఇప్పటికే నాబార్డు వారు ఎస్సీ ఎస్టీలకు గోదాం నిరా ్మణాలకు సబ్సిడీతో కూడిని నిధులు ఇస్తున్నారు. కాని అంతగా కార్యరూపం దాల్చకపోవడంతో ఎవరు ముందుకు రావడం లేదు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కూడా కనీసం 50 శాతం సబ్సిడీ ఇచ్చి గోదాంల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. జిల్లాలోనే గాక తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చే వరదల కారణంగా వడ్లు తడిసిపోతున్నాయి. సిఎంఆర్ ధాన్యం సివిల్ సప్లై నిబంధనల ప్రకారం క్వింటాలు ధాన్యానికి 68 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉండగా తడిసిన ధాన్యం కారణంగా మిల్లుల్లో ఆడించిన ధాన్యం క్వింటాలు 60 నుండి 65 కిలోలు మాత్రమే వస్తున్నాయని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. అయితే రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసిపోవడం, ధాన్యం శు భ్రంగా లేదనే కారణంతో రైతులు అమ్మిన వడ్లలో కోతలు విధిస్తున్నారనే అపవాదు మిల్లర్లు మోయాలి ్స వస్తుంది. గత సంవత్సరం జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ లు సమన్వయంతో సిఎంఆర్ ధాన్యంలో ఒక్క కిలో కోత విధించకపోవడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. రబీ ధాన్యంలో బాయిల్డ్ ధాన్యం సిఎంఆర్ బియ్యంగా మార్చడం ప్రారంభించినట్లు సమాచారం, మరీ ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రెండు నెలల్లో ఖరీఫ్ పంట చేతికొచ్చే ధాన్యం మిల్లులకు వస్తుంది. ఇన్ని అవస్థలు ఎదుర్కొంటూ కూడా తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎంఆర్ బియ్యం ఇవ్వడంలో ప్రథమ స్థానంలో ఉండగా, ములుగు జిల్లా సిఎంఆర్ బియ్యం అందజేయడంలో రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటికైనా తమకు రావాల్సిన చార్జీలు చెల్లించి ఆదుకోవాలని రైస్ మిల్లర్లు కోరుతున్నారు.

## ఆపదలో ఆపద్బాంధవుడు శీనన్న

*పెద్దవంగర,డిసెంబర్15,ప్రభాతవార్త*

మండలంలోని అవుతాపురం గ్రామంలో గాదెరాజు ఉప్పలయ్య గత కొద్దిరోజుల క్రితం మరణించగా అతని దశదినకర్మకు శుక్రవారం మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ 50కేజీల బియ్యాన్ని అందజేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. అదేవిధంగా తినడానికి బియ్యం లేవని తెలిస్తే వెంటనే వారి ఇంటికి వెళ్లి సహాయం చేసే మనసున్న మహానుబావుడని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, సోమయ్య, గద్దల స్వామి, సుధాకర్, వెంకన్న, శ్రీనివాస్, సోమ చంద్ర, వలీపాషా, రహిమాన్, ప్రభాకర్, ఎండి యాకుబ్, సంపత్‌రెడ్డి, లక్ష్మినారాయణ, మహిళ అధ్యక్షురాలు బొమ్మెరబోయిన రేణుక, గద్దల పద్మ, మైనార్టీసెల్ అధ్యక్షురాలు సలీమ, మధు, గోపాల్, కొండసాగర్, వెంకన్న, వీరేష్, వెంకటేష్, బానుసాయి, ఐలయ్య, సోమాచారి తదితరులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ పరిక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజి తరువాయి



జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సిల వారిగా అమ్మాయిల జననాలను సమీక్షించడం జరిగింది. జిల్లాలో అమ్మాయిల జననాలు తక్కువ నమోదు అవుతున్న ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా స్కానింగ్ పరీక్షలు దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి హెచ్చరించారు. ఈ సమావేశంలో హనుమకొండ డీఎంహెచ్‌వో డా.బి.సాంబశివారావు, డిప్యూటి డీఎం.హెచ్‌వో డా.ఎండి. యాకుబ్‌పాషా, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, శ్రీఆర్‌కృష్ణమూర్తి, మాజీ ఎన్జీవో, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, డిప్యూటి డెమో కే.ప్రసాద్, స్టాటికల్ ఆఫీసర్ ప్రన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఇంచార్జీ అదనపు కలెక్టర్ నాగ పద్మజ**

*ములుగు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :*



ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ నాగ పద్మజ అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం మేరకు జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని ఆమె పేర్కొనా ్నరు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రాజెక్టు డైరెక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించిన రుణాల విధి విధానాలను తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ అధికారి తుల రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, లోన్ అడ్వైజర్ రాజేశ్, డిపిఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విఫ్‌గా నియామకం పట్ల సంబురాలు

*నర్సింహులపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడంతోపాటు డోర్నకల్ నియోజకవర్గాని చెందిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు ప్రభుత్వ విఫ్‌గా నియామకం చేయడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బొబ్బ సోమిరెడ్డి, మైదం మల్లయ్య, ఏకె ఖాన్, వెంకన్న, రణదీర్‌రెడ్డి, వెంకన్న, రజిని కాంత్ ,రవీ ందర్‌రెడ్డి, వాసు, యాకన్న, అవిలేయ తది తరులు పాల్గొన్నారు.



# విభాగాల మధ్య సమన్వయం అవసరం

### సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించ వచ్చు బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

### పోలీసు, రెవెన్యూ, విద్యుత్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ అండ్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ విభాగాల (డిపార్టుమెంట్‌లు) మధ్య సమన్వయం లేకపోవడం విచారకమని, విభాగాల వారీగా సమన్వయం ఎంతో అవసరం అని దీనివల్ల ఎటువంటి సమస్యలనైన పరిష్కరించ వచ్చునని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ



(కుడా) కార్యాలయంలో శుక్రవారం టౌన్‌ప్లానింగ్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్ అండ్ హెల్త్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిడబ్ల్యు ఎంసికి సంబంధించిన సమస్యలను పరిష్క రించడానికి వివిధ శాఖల సమన్వయం అవ సరమని సూచించారు. బల్దియా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భవ నాలకు సంబం ధించిన పన్నుల వసూళ్లు, వీధి వ్యాపారులకు సంబంధి ంచిన సమస్యల పరిష్కా రానికి పోలీసు ట్రాఫిక్ వారి సహకారం అవసరం అని, విద్యుత్ సరఫరాలో అవాంత రాలను నిరోధించడానికి ఎన్‌పి డిసిఎల్ వారి సహకారం అవ సరం ఎంతైనా ఉందని, ఈ సమా చారం బల్దియాకు అంద జేయ డం వల్ల ప్రజల సమస్యల పరిష్కా రం సులభ తరం అవు తుందని, వీధి వ్యాపారుల ట్రాఫిక్ పరంగా ఎదుర్కొనే సమ స్యలకు మెప్మా వారి సహకారంతో త్వరిగతిన పరిష్కరించ వచ్చుని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హన్మకొండ ఆర్డీఓ రమేష్, డిసిపి ప్రకాశ్ రెడ్డి, ఎసిపిలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బయో మైనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

### బయో మైనింగ్ ప్రక్రియ తీరును క్షేత్రస్థాయి పరిశీలన

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

బయో మైనింగ్ ప్రక్రియలో వేగం పెంచి జనవరి చివరి కల్లా పూర్తి చేయాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధి 46వ డివిజన్ రాంపూర్ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా కొనసాగుతున్న పనితీరును యార్డులో కలియ తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బయో మైనింగ్ ద్వారా చెత్తను నిర్వీరనయం చేస్తూ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. డంప్ యార్డులో 3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉండగా ఇప్పటి వరకు ఒక లక్ష 50వేల మెట్రిక్ టన్నుల చెత్త (సుమారు 50 శాతం) బయో మైనింగ్ ద్వారా ఇప్పటికే నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. మిగిలి ఉన్న సుమారు ఒకలక్ష 50వేల మెట్రిక్ టన్నుల చెత్తను వచ్చే జనవరి చివరి నాటికి పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసేలా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ప్రతిరోజు సుమారు 1600 మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసెసింగ్ జరుగుతున్నదని, షిఫ్టలను, యంత్రాలను,



మెన్ అండ్ మెటీరియల్‌ను పెంచి ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని సకాలంలో చేరుకోవాలన్నారు. చెత్త బయో మైనింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా కనీస ప్రమాణాలు పాటించాలని సూచించారు. వెలువడిన అంత్య ఉత్పన్నాలను, ఆర్‌డిఎఫ్‌లను సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపడంతో పాటు వ్యవసాయ శాఖ ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించి పొలాల్లో మెన్యూర్ (ఎరువు)గా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, డిఇ సంతోష్‌బాబు, ఏఈలు వెంకటేశ్వర్లు, సంతోష్‌తో పాటు సైట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్‌పై దాడి చేసిన నిందితుల లొంగుబాటు

### రిమాండ్‌కు పంపిన పోలీసులు

### వరంగల్ ఏసిపి బోనాల కిషన్

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ నగరంలోని ఈనెల 5న అర్ధరాత్రి సుమారు ఒంటిగంటకు రాకేష్ వ్యక్తిపై దాడి చేసిన ముగ్గురువ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన పోలీసులు శుక్రవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎకెల్లి రాకేష్ (23) శాంతినగర్‌కు చెందిన వ్యక్తి తనతో పాటు పర్లపల్లి విజయతో తొర్రూరు వెళ్లడానికి బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యలో బస్టాండ్ పరిధిలో గల ఛాంబర్ ఆఫ్ కామర్సు ఆఫీసు ముందు నుండి అనంతలక్ష్మి ఆయుర్వేద ఆస్పత్రి మెయిన్‌గేటు ముందుకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు ఆ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించారు. వారించిన ఎకెల్లి రాకేష్‌ను గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లబండతో తీవ్రంగా దాడిచేసి పారిపోయారు. అతని తల వెనుక భాగం, ఎడమ చెవి కింద ఎడమ చెంపపై తీవ్ర గాయాలు అయి అపస్మారక స్థితిలో పడి పోయాడు. అతని వెంట మహిళ బస్టాండ్‌లో ఉన్న వ్యక్తుల సాయంతో రాకేష్‌ని 108 అంబులెన్స్‌లో ఎంజిఎం ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స




పొందుతూ ఈనెల 12న మృతి చెందాడు. కేసు దర్యాప్తులో భాగంగా నేరస్తుల గురించి పోలీసులు వెతుకుంతుండగా సిసి పుటేజీ ఆధారంగా నిందితులు మిట్టపల్లి శ్రీధర్, సదువుల బన్ని, ఇస్లావత్ ప్రవీణ్ గరీబ్‌నగర్, వరంగల్‌కు చెందిన వారుగా గుర్తించారు. పోలీసులు గాలింపు ముమ్మరం చేయడంతో శుక్రవారం ఇంతజర్గంజ్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఏసిపి బోనాల కిషన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఇన్స్‌పెక్టర్ ఎం.శ్రీనివాస్, ఎస్ఐ కొమురెల్లి, క్రైమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

నర్సింహులపేట,డిసెంబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాసన అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్‌హాల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....ప్రభుత్వ హామీల్లో భాగంగా 6గ్యారెంటీలతో పాటు మండలం లోని కళాశాలలో, పాఠ శాలల్లో ఖాళీగా ఉన్న అద్యాపక ఉద్యోగాలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర



మంలో పార్టీ జిల్లా నాయకులు గునిగంటి మోహన్, వీరన్న, సోమిరెడ్డి, యాకుబ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యాకోబు తదితరులు పాల్గొన్నారు.




# పని చేయని సీసీ కెమెరాలు

### నడికూడ మండల కేంద్రంలో

### అలంకారప్రాయంగా కనపడుతున్న కెమెరాలు

నడికూడ,ప్రభాతవార్త:



ఒక సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమంటారు. దొంగ తనాలు, అసాంఘీక కార్యకలాపాలు,నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమైనది.ఇలాంటి సంఘటనలు జరిగినపుడు వాటిని చేదించ డంలో పోలీసులకు ఈ సీసీ పుటేజీలు చాలా ఉపయోగపడుతాయి.ఏవైనా చిన్న చిన్న ప్రమాదాలు జరిగినా సీసీ పుటేజీ ఆదారంగా ఈజీగా గుర్తించ వచ్చు. నడికూడ మండల కేంద్రంలో లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలు కేవలం అలంకారప్రాయంగానే కనప డుతున్నాయి. దాదాపు 4 సంవత్సరాలుగా పని చేయకుండా ఉన్నాయి.అప్పట్లో పోలీస్ శాఖ ప్రోత్సాహంతో గ్రామంలోని కొందరి దాతల సహకారంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేశారు.గ్రామాలలో పోలీసు అధికారులు సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నడికూడ మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేశారు.దాతలు కూడా ముందుకు వచ్చి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించారు.ఏర్పాటు చేసిన తర్వాత కొన్ని రోజులు బాగానే పని చేసినా రిపేర్లు వచ్చినపుడు నిర్వహణ లేక,సరైన టెక్నిషియన్లు లేక వాటిని సరిచేయకపోవడంతో కెమెరాలు అలంకారప్రాయంగానే కనపడుతున్నాయి.నడికూడ మండల కేంద్రంలోని సీసీ కెమెరాల పుటేజీలు కూడా పరకాల పోలీసులకు చాలా ఉపయోగపడిన సంఘటనలు ఉన్నాయి.కెమెరాలు పని చేయకపోవడంతో అపుడపుడు జరిగిన దొంగతనాలను గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా సీసీ కెమెరాలపై అధికారులు దృష్టి సారించి కెమరాలు మళ్లీ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యార్థినిలు మహిళలకు

# ఉపయోగకరంగా ఉంది

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత ప్రయాణం ద్వారా విద్యార్థినిలు, మహిళలకు ఉపయోగకరంగా ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం నుంచి జీరో టికెట్ల జారీచేయడం జరుగుతుందని జనగామ జిల్లా డిపో మేనేజర్ వెల్దండ జ్యోత్స్నను జిల్లా కలెక్టర్ శివలింగయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి మహాలక్ష్మీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 1,81,309మంది మహిళా ప్రయాణీకులు ప్రయాణం కొనసాగించారని తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థినిలు, రోజువారి పనిచేసుకునే మహిళలు తదితర వర్గాల మహిళలందరికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహిళ ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించుటకు సిబ్బంది సహకరించాలని కలెక్టర్ సూచించారు.





# జనగామ వార్త

## తక్కువ ధరకు ఇంటర్‌నెట్ సేవలను అందించడమే పీఎం వాణి లక్ష్యం

**రఘునాథపల్లి, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**



గ్రామీణ ప్రాంతంలోని సామాన్యప్రజలకు అతితక్కువ ధరకే ఇంటర్‌నెట్ సేవలను అందించాలనే లక్ష్యంతోనే పీఎం వాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సంస్థ వ్యవస్థాపకులు సూరజ్‌సింగ్ తెలిపారు. మండలకేంద్రంలోని అబ్దుల్‌మియా మీసేవ సెంటర్లో ప్రధానమంత్రి వాణి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో ఎక్స్‌ప్లోర్డ ఇన్ఫోటెక్ నెట్వర్కు ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూరజ్‌సింగ్ మాట్లాడుతూ అతి తక్కువ ధరకు ఇంటర్‌నెట్ సేవలను అందించేందుకు సీఎం వాణి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, సంస్థ ప్రతినిధులు స్వప్న, రిచా, సుశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొరాయించిన ఆర్టీసీ బస్సుల ఫాస్ట్‌స్టాగ్

### కోమల్ల టోల్‌ప్లాజా వద్ద ఆర్‌టీసీ బస్సుల నిలిపివేత

**రఘునాథపల్లి, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**



వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కోమల్ల టోల్‌ప్లాజా వద్ద టోల్‌ప్లాజా సిబ్బంది శుక్రవారం ఆర్‌టీసీ బస్సులను నిలిపివేశారు. శుక్రవారం ఉదయం వరకు ఆర్‌టీసీ బస్సులు రవాణా యధావిధంగా కొనసాగాయి. కాగా, ఆర్‌టీసీ ఫాస్ట్‌స్టాగ్ ఒక్కసారిగా మొరాయించడంతో సుమారు 20 ఆర్‌టీసీ బస్సుల వరకు టోల్‌ప్లాజా వద్ద బారులు తీరాయి. దీంతో ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్ టోల్‌ప్లాజా సిబ్బందితో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరగా బస్సులను పంపించారు. దీంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**



తెలుగు జాతికోసం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలనే ఫణంగా పెట్టి తెలుగు ప్రజలు సగర్వంగా తలెత్తుకు తిరిగేలా ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వైశ్యసంగం మండలశాఖ అధ్యక్షుడు జీడిగం భిక్షపతి, కోశాధికారి శివశంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు బెజగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జిడిగం సుధాకర్, శ్రీనివాస్, టి.శివకుమార్, ఉపాకిరణ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంక్రీట్ మిల్లర్ల దొంగల అరెస్ట్

### - జనగామ పోలీసులను అభినందించిన డీసీపీ

**జనగామ, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**



కాంక్రీట్ మిల్లర్లను దొంగతనం చేసిన నిందితులను అరెస్టు చేయడం జరిగిందని వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ పి.సీతారాం తెలిపారు. శుక్రవారం జనగామ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సీతారాం దొంగతనాల విషయాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం సోలాస గ్రామానికి చెందిన ముగ్గురు నిందితులు తిరుపతి శివయ్య, తిరుపతి హరికృష్ణ, తిరుపతి బాలయ్య నుంచి రూ.4.10లక్షల విలువైన మూడు కాంక్రీట్ మిల్లర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు ముగ్గురు కూలీపనిచేసుకుని జీవిస్తుంటారని, కుటుంబం గడపడానికి కూలిపని నిమిత్తం వీరు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లోని ఒక పెట్రోల్ బంకులో పనిచేయగా వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకుని విలాసవంతంగా జీవించడానికి నిర్ణయించుకుని నెలక్రితం దొంగతనం చేయడాన్ని నిర్ణయించుకుని హుస్నాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్లి అక్కడ రాత్రి ఒక కాంక్రీట్ మిల్లు కనిపించడంతో దానిని దొంగిలించి చెట్లపొదలలో దాచినట్లు తెలిపారు. అదేవిధంగా ఎల్లమ్మగుడిదగ్గర మరో మిల్లర్‌ను కూడా తెచ్చి రెండు మిల్లర్లను ఒక్కదగ్గర పెట్టారని, కొద్దిరోజుల తరువాత హుస్నాబాద్‌నుంచి జనగామకు వచ్చి జనగామలోని రైల్వేస్టేషన్ దగ్గరలో ఒక కాంక్రీట్ మిల్లర్‌ను కూడా దొంగిలించి మూడింటిని కలిపి ఎక్కడైనా అమ్మేందుకు మూడు మిల్లర్లను జనగామ పట్టణ శివార్లలో పెట్టినట్లు తెలిపారు. కాగా, దొంగిలించిన మూడు కాంక్రీట్ మిల్లర్లను అమ్ముకుం దామని శుక్రవారం మిల్లర్లుపెట్టిన స్థలం వద్ద అనుమానంగా తిరుగుతుండగా జనగామ సీఐ శ్రీనివాస్, క్రైం పోలీసు సిబ్బంది వారిని పట్టుకుని విచారించగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారన్నారు. మూడు మిల్లర్లను దొంగిలించిన నిందితు లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్ఐ జి.అరుణ్, ఏఎస్ఐ పి.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు కె.మహేష్, బి.కర్ణాకర్, టి.రామన్నలను డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

## వ్యవసాయానికి సేంద్రీయ ఎరువులు వాడాలి

**తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**




మనోస్ యూనిదాస్ లోడి సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలపరిధిలోని మాన్సింగ్ తండా గ్రామంలో రైతులకు మహిళలకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ లోడిసంస్థ పంపిణీచేసునతన్న బీర, బెండ, కాకర, బుడుమ, గోరుచిక్కుడు కూరగాయల విత్తనాలను రైతులు తమ వ్యవసాయ భూములలో పదినుంచి ఇరవై గుంటల వరకు వేసుకుని వాటికి సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్టు, జీవామృతం పెంట, వేపనూనె, లాంటివి వాడుకుని పంట పండించుకోవాలని, రసాయన ఎరువులు పూర్తిగా తగ్గించి సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు తినడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి, గ్రామసర్పంచ్ నంద్యానాయక్, మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాఫ్ కనకం రవీందర్, భిక్షపతి, తిరుమల రమేష్, రైతులు పాల్గొన్నారు.

## యశస్వినిరెడ్డి గెలుపుతో దుర్గామాతకు మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**

దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గెలుపును కోరుతూ గత నెలలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అందులో భాగంగా భారీ మెజార్టీతో యశస్వినిరెడ్డి గెలుపొందగా ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం దుర్గామాత అమ్మవారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్, గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు వరికెల రతన్, చీమల బీరయ్య తదితర నాయకులు తమ మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, మాజీ బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన వెంకన్న, బస్వ సోమన్న, ప్రవీణ్, జహంగీర్, ఎలుకపల్లి నాగరాజు, కాంటారి హరీష్, రెడ్డిరాజుల యాకన్న, చింత శ్రీకాంత్, భాస్కర్, నిమ్మల గణేష్, తొలుపునూరి వెంకటయ్య, మానసపల్లి సాత్విక్, గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటమిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు

### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

**జనగామ టౌన్, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నియంతృత్వ రాచరిక పాలనను తెలంగాణ ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడాన్ని చూసి భరించలేక బీఆర్ఎస్ నాయకులు తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని భయపడుతూ పదిరోజులు కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తెలంగాణ ప్రజలే కాకుండా సీపీఐ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పాతూరి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో ముంచడమే కాకుండా అవినీతిలో నిండా మునిగినటువంటి బీఆర్ఎస్ నాయకులు నేడు విమర్శించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనిపించకుండా రహస్యంగా జీవితాన్ని గడుపుతూ ఎవ్వరికి అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఒక రాచరిక పాలన నడిపినటువంటి నియంతృత్వ బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు కాంగ్రెస్‌పార్టీని దాని మిత్రపక్షమైన సీపీఐని నమ్మి సంపూర్ణ మెజార్టీతో గెలిపించారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ చెప్పింది నిజమని నిరూపించే విధంగా బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ కలిసి కాంగ్రెస్‌పార్టీని చీల్చి అధికారంలోకి వస్తామని చెప్పడం బీఆర్ఎస్ పార్టీ దివాళకోరు తనానికి నిదర్శనం అన్నారు. కుట్రలు, కుతంత్రాలకు బీఆర్ఎస్ పార్టీ పాల్పడితే ఈ రాష్ట్ర ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గ్రామాలకు విస్తరించి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ సభ్యత్వాన్ని పెంచాలని రాబోయే స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, ఆదిసాయన్న, జిల్లా నాయకులు జనార్దన్, సదానందం, సోమయ్య, రమేష్,మల్లయ్య, మధు, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 30వ మహాన్నదానం


చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారికి నైవేద్యం సమర్పించి మాలాధార

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
30వ మహాఅన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 30వ మహా అన్నదానం ఏర్పాటులో దాతలుగా పెరుమాండ్ల మానసశ్రీధర్‌రెడ్డి, జీజుల సాగర్ రజిత చాలప శ్రీనివాస్ సుమలత, మొగుళ్లపల్లి నాగరాజు సునీత, రాఘవేంద్ర గోపాల సన్నాఫ్ రవీంద్రగోపాల కోదాటి గోపాలకృష్ణ అనిత మోత జయపాల్‌రెడ్డి, దేవిసాయిరెడ్డి, కృష్ణ శ్రవంత్ తల్లి సరోజన కూచన రమేష్ లత, వరంగల్ వాస్తవ్యులు చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారికి నైవేద్యం సమర్పించి మాలాధార స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్త, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగరికొండ వేణుగోపాల్‌గుప్తా, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజుగుప్తా, ఆలయ కమిటీ బృందం, అర్చకులు గురుస్వాములు, గుమస్తాలు, వంటశాల బృందం, మిడిదొడ్డి బాబురావు, ఆకుల ప్రభాకర్, భరత్, కార్తిక్, రాము, శ్రీధర్, రాజు, అన్నదాతల బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
చెన్నారావుపేట నూతన ఎస్ఐ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన మహేందర్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. అతని స్థానంలో శ్రీనివాస్ నియమితులై బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌ల ఆధ్వర్యంలో స్టేషన్‌కు చేరుకొని శాలువాతో సన్మానించి బొకే అందించారు. వీరి వెంట రామచంద్రు తదితరులు ఉన్నారు. అలాగే నూతన ఎస్ఐని ఎన్ఎస్‌యూఐ నాయకులు వనపర్తి శోభన్‌కుమార్, గోల్కొండ వంశీల ఆధ్వర్యంలో స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐని సన్మానించారు. వీరివెంట మంద రవితేజ, సాయి, విజయ్, మురళి, శ్రీధర్, జయప్రకాష్, పవన్, రాజవర్ధన్, రాజు తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ కులస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-మేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్**

**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ముదిరాజ్ కులస్తులకు ఇచ్చినటువంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ- ఏలోకి మార్చాలన్నారు. ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. గతంలో సైతం నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బీసీఏలోకి మార్చేందుకు ప్రయత్నించగా కొన్ని అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మక్తల్‌నుండి ముదిరాజ్ కులస్తులు వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తికి మంత్రి వర్గంలో స్థానం కల్పించి లక్షలాది మంది ముదిరాజ్‌ల ఆకాంక్ష నెరవేర్చాలన్నారు. ఈ సమావేశంలో చిదబోయిన బిక్షపతి, నిమ్మన బోయిన రమేష్, చిలుకలపెద్ది పెద్దవీరస్వామి, ఈర్ల పెద్ద రమేష్, చిన్న రమేష్, బండారి కృష్ణ, ఈర్ల ఐలుమల్లు, అజేందర్, రాజాలు తదితరులు ఉన్నారు.



# జాతీయ స్థాయి పోటీలకు మోడల్ కళాశాల విద్యార్థిని ఎంపిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 19 జాతీయ స్థాయి కోకో పోటీలకు మండలంలోని అమీనాబాద్ మోడల్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని బానోతు సీత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థిని ప్రతిభ చాటిందన్నారు. ఈ మేరకు వారంతా మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 16 నుండి 19 వరకు జాతీయ స్థాయి ఖోఖో పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థిని మరోసారి సత్తా చాటాలని తాము ఆశిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు విద్యార్థినికి ప్రోత్సాహకంగా కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు రూపాయలు 2వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చెరువు కొమ్ముతండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దురుసోతు శ్రీను రూపాయలు 500 అందించారు. ఈ మేరకు ఖోఖో కోచ్ కోట రాంబాబును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంటవార్పుతో పోస్టల్ సిబ్బంది నిరసన



**చెన్నారావుపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి సమస్యల సాధన కోసం తపాలా కార్యాలయం సిబ్బంది వంట వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 12 నుండి సిబ్బంది నిరవధిక సమ్మె చేపడుతున్నారు. ఇందులో భాగంగా స్థానిక తపాలా కార్యాలయం వద్ద సిబ్బంది వంట వార్పు నిర్వహించి తమ నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాపాలా ఉద్యోగుల సంఘం వరంగల్ డివిజన్ ప్రాంతీయ కార్యదర్శి పిలుపు మేరకు సిబ్బంది సమ్మెను శాంతియుతంగా ఉధృతం చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు, ఒత్తిళ్లు వచ్చినప్పటికి సమ్మె కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఇంక్రిమెంట్లు వేయిటేజీ, పేస్కేలు కల్పించి ఉద్యోగ భద్రత అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు




**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పాదయాత్రకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ స్థానిక అయ్యప్ప దేవాలయం ముందు సంఘీభావం తెలిపారు. శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి విజయం సాధించి అశోక్‌నగర్‌లో ఉన్న దేవాలయం నుంచి గీసుగొండ మండలం కొమ్మాల నర్సింహస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేస్తామని మొక్కుకున్న కాంగ్రెస్ నాయకులు నేడు ఈ పాదయాత్రను చేపట్టారు. అశోక్‌నగర్ నుంచి నర్సంపేట మీదుగా మహేశ్వరం లక్నేపెల్లి, గిర్నిబావి నుంచి కొమ్మాలకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రావుతో పాటు అశోక్‌నగర్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు పాటించాలి




**దుగ్గొండి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డాక్టర్ పృధ్విరాజ్ కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. మన పరిసాల చుట్టు గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, సిహెచ్‌వో సిలోమి, ఏఎన్ఎం రోజమ్మ, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల వారోత్సవాలు

**నర్సంపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**
మానవ హక్కులను కాపాడవలసిన బాధ్యత సమాజంలో నివసించే ప్రతి పౌరుడిపై ఉందని ఏ.ఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ అన్నారు. మానవ హక్కులను కాపాడవలిసిన బాధ్యత సమాజంలో నివసించే ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అలాగే హక్కుల ఉల్లంఘన జగరకుండా హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి పౌరుడు బాధ్యత కలిగి ఉండాలన్నారు. 1948వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ మానవులందరికి ఏవిధమైన జాతి,కుల, వర్గ, బాష, జాతీయత లాంటి తేడాలు సమానమైన 30వ కనీస మానవ హక్కులను గుర్తించి ఆమోదం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, బిక్షపతి, బుచ్చిరాములు, రమేష్, శైలేజ, ఎం.రమేష్, శ్రీలత, ఉపాధ్యాయులు సంస్థ సభ్యులు రామసేవక్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మోసం చేసిన కార్మిక సంఘాలకు బుద్దిచెప్పాలి

## గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ప్రచారం చేసిన కోదండరాం

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త

గత ఆరు దఫాలుగా సింగరేణిలో గెలుపొందిన కార్మిక సంఘాలు కార్మిక వర్గంకు తీరని అన్యాయం చేసినందున ఈ సారి జరిగే ఎన్నికల్లో ఆయా సంఘాలకు బుద్ది చెప్పాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ కోదండరాం అన్నారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, హెచ్ఎంఎస్ ఆద్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6, ఏరియా వర్క్‌షాపు, ఆసుపత్రి, జీఎం కార్యాలయం, ఓసీపీ 02 గనుల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ 1998 వరకు సింగరేణి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ఆరు దఫాలుగా గుర్తింపు సంఘంగా గెలుపొందిన సంఘాలు వారి హక్కులను హరించివేశారని, యాజమాన్యంకు తాకట్టు పెట్టారని



ఆరోపించారు. ఇప్పటి వరకు గెలుపొందిన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టీబీజీకేఎస్ సంఘాలు యాజమాన్యం, ప్రభుత్వంకు అనుగుణంగా నిలిచి కార్మికుల హక్కులను తాకట్టు పెట్టారని అన్నారు. కార్మికుల పక్షాన సింగరేణి పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న హెచ్ఎంఎస్ తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సింగరేణిలో హెచ్ఎంఎస్‌ను గెలిపిస్తే సింగరేణిలో ప్రతి ఏటా ఐదు గనులను చేపట్టి పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, ప్రతి కార్మికునికి స్వంత ఇంటి స్థలం, వడ్డీ లేకుండా 20 లక్షల రుణం, కోలిండియా మాదిరిగా ఇన్‌కంటాక్స్ రద్దు చేస్తామని, ప్రవేట్ కార్మికులను పర్మినెంట్ చేయటంతో పాటు ఆన్‌లైన్ పద్దతిలో సీఎంపిఎఫ్ రుణాలను అందజేస్తామని కోదండరాం ప్రకటించారు. మహిళ ఉద్యోగులకు అర్హతను బట్టి పదోన్నతి, యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్‌లు వంటి అనేక హక్కులను సాధించటం జరుగుతుందని మెనిఫేస్టో వివరాలను కోదండరాం వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, హెచ్ఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బత్తిని సుదర్శన్, టిఎస్‌యుఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రాజన్న, దేవి సత్యం, పోతుల నరసయ్య, చంద్రశేఖర్, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, జైపాల్‌షింగ్, రాళ్లబండి బాపు తదితరులు పాల్గోన్నారు.

## సీనియర్ క్లరికల్ స్టాఫ్‌కు న్యాయం చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



సీనియర్ క్లరికల్ స్టాఫ్‌కు న్యాయం చేయాలని సెక్రటేరియల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చిప్పకుర్తి రమేష్, బోగ రమేష్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో చాలా మంది సీనియర్ క్లరికల్ స్టాఫ్ గనులపై పనులు చేస్తున్నారని, బదిలీల విషయంలో వారికి తగురీతిలో న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే సీనియర్ క్లర్స్ బదిలీల విషయంలో ధరఖాస్తు చేసుకున్నందున వారందరికి న్యాయం చేయాలని కోరారు. నాయకులు కరీం, మల్లేపల్లి రవి, దాసరి సదానందం, చంద్రయ్య, కృష్ణారెడ్డి, ప్రణయ్ తదితరులు పాల్గోన్నారు.

## కార్మిక వ్యతిరేక సంఘాలను తిరస్కరించాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



కార్మిక వ్యతిరేక సంఘాలను సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తిరస్కరించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వర్‌రావు కార్మికులను కోరారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద విప్లవ కార్మిక సంఘాల ఆద్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాభాలతో నడుస్తున్న సింగరేణిలో భూగర్భ గనుల మూసివేత విచ్చల విడిగా సాగుతుందని, ఒకప్పుడు సింగరేణి పరిశ్రమలో 1 లక్షా 16 వేల మంది కార్మికులుండగా 64 భూగర్భ గనులను 22కు కుదించారని ఆరోపించారు. లాభాల బాటలో పయనిస్తున్న సింగరేణి పరిశ్రయ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఇందుకు జాతీయ కార్మిక సంఘాల విధానాలే కారణమని అన్నారు. సింగరేణిలో భూగర్భ గనులు, పరిశ్రమ రక్షణ, ప్రవేటీకరణ వ్యతిరేకంగా సంస్థను కాపాడుకోవటం కార్మికుల తక్షణ కర్తవ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిఎల్‌బికేఎస్ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, ఆరెల్లి క్రిష్ణ, సిహెచ్‌నర్సింగం, ఆర్ సమ్మయ్య, నున్నా అప్పారావు తదితరులు పాల్గోన్నారు.

## ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



సింగరేణి ఆవిర్భావ వేడుకలను భూపాలపల్లి ఏరియాలో ఘనంగా నిర్వహించాలని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అద్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ వేడుకలను సింగరేణి క్రీడా మైదానంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. వేడుకలను పురస్కరించుకొని రకరకాల ఆటలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, డీజీఎం సివిల్ రవికుమార్, అధికారులు జోతి, శ్రీనివాస్, రజనీకుమారి, రవికుమార్, క్రాంతికుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పలువురు ప్రజాప్రతినిధులకు సత్కారం

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త

ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు ఇటీవల అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధులను హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, డోర్నకల్ ఎంఎల్ఎ రామచంద్రనాయక్, రామగుండం ఎంఎల్ఎ మక్కన్‌సింగ్ ఠాకూర్‌లను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, నాయకులు లింగంపల్లి వేణురావు, సీనియర్ రిటైర్డ్ అధికారి దేవల్ల గురువయ్య, చిట్యాల మండల అద్యక్షులు గూట్ల తిరుపతి, రేగొండ మండల అద్యక్షులు ఇప్పకాయల నరసయ్య, గణపురం మండల అద్యక్షుడు రేపాక రాజేందర్, గణపురం మండల వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు వెంపటి భువనసుందర్, నాయకులు సూరం వీరేందర్, సోషల్ మీడియా ఇంచార్జి జోడు ప్రదీప్ తదితరులు పాల్గోన్నారు.



## ప్రశంసలు అందుకున్న భూపాలపల్లి ఎంఎల్ఎ పిఆర్ఓ శ్రీనివాస్

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త



భూపాల పల్లి నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణరావు పీఆర్ఓ శ్రీనివాస్ రాజనీతి స్ట్రాటజీస్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్‌ను అందు కున్నా రు. లకిడికాపూల్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ సీఈఓ ఎర్రబెల్లి రజనీకాంత్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భూపాలపల్లికి చెందిన శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రంతో పాటు సర్టిఫికెట్‌ను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మా సంస్థ ద్వారా భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు దగ్గర అంకితభావంతో పనిచేస్తూ, ఎంఎల్ఎగా గెలుపోందుటకు పిఆర్ఓగా విశేష కృషి చేసినందున రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ గుర్తించి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రశంసా పత్రంను అందజేయటం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో సర్వేలు జరపటం, వాటిని విశ్లేషించటంలో మా సంస్థ అత్యంత విశ్వసనీయమైందని మరో సారి నిరూపించిందని అన్నారు.

# ఏఐటియుసితోనే సింగరేణికి రక్షణ

## లాభాల వాటా సాధించిన ఘనత ఏఐటియుసిదే

## ఏఐటియుసిలో భారీగా చేరికలు

భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త

ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలవటం వలన సింగరేణిలో కార్మికులకు రక్షణ ఉంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో జరిగన గేట్ మీటింగ్‌లో రమేష్ మాట్లాడారు. కార్మిక పోరాటాల ద్వారా గతంలో ఏఐటియుసి అనేక హక్కులను సాధించిందని, పోరాటాల ఫలితంగా వచ్చిన హక్కులను కార్మికులు అనుభవిస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ గెలిచి 10 సంవత్సరాల కాలంలో కార్మికులకు సంబందించిన సమస్యలపై



ఎటువంటి స్ట్రక్చర్ సమావేశాలను నిర్వహించకుండా దాటవేశారని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోవటంలో టీబీజీకేఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో టీబీజీకేఎస్ నాయకులు పైరవీలకు పాల్పడి కార్మికుల నుండి డబ్బులను దండుకున్నారని విమర్శించారు. కేంద్రంలో కొనసాగుతున్న మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను హరించివేశారని అన్నారు. ఇప్పటి వరకు 80 ఏళ్ల చరిత్రలో అనేక కార్మిక చట్టాలను ఏఐటియుసి మాత్రమే సాధించటం జరిగిందని, 1964లో బోనస్ చట్టం, పెన్షన్ తీనుకువచ్చిందని అన్నారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలిచే ఏఐటియుసి ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని రమేష్ కార్మికులను కోరారు. కార్యక్రమంలో భాగంగా ఏఐటియుసిలో 100 మంది చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, ఇంచార్జీ ఆసీఫ్ పాష, మాతంగి రాంచందర్, జి శ్రీనివాస్, చంద్రమౌళి, రవికుమార్, జి తిరుపతి, మల్లిఖార్జున్, తోట రాంచందర్, నాగేంద్రబాబు, కుమార్, నల్ల సత్తి, రాజేందర్, ఎస్ తిరుపతి, కే శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రాయమల్లు, సమ్మిరెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,డిసెంబర్15,(ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధిహామి పనులతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు చెందిన పేదలకు ఉపాధి లభిస్తుందని కూలీలు ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలని మహాత్మగాంధీ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీం జిల్లా గ్రీవెన్స్ అధికారి బెస్తం ఆదాం అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ సర్పంచ్ జినక మణి అధ్యక్షతన జరుగగా ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనుల కోసం సంవత్సరానికి రూ.కోటి ప్రతిపాదనలు పంపిస్తుండగా దానికి



తగిన విధంగా పనులు కల్పించలేకపోయారని గ్రామస్థాయిలో ఉపాధి సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 2020డిసెంబర్ నుండి 2023డిసెంబర్ వరకు రూ.3కోట్ల విలువ గల పనులు కల్పించాల్సి ఉండగా కేవలం 83లక్షల విలువ గల పనులు మాత్రమే లేబర్ చేసినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుందన్నారు. ప్రజలు పనికావాలని ధరఖాస్తు చేసుకోకపోవడం, అవగాహన లోపంతో ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతుల కూలీలను వ్యవసాయ పంటపొలాల్లో పనిచేయుటకు ఉపయోగించుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 20న మండలకేంద్రంలో మండల సోషల్ ఆడిట్ సభ జరుగుతుందని తెలిపారు. గ్రామ సామాజిక తనిఖీ సభలో డిఆర్పి అనిల్, పంచాయతీ కార్యదర్శులు నిరోషా, ఎం.శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలువాల యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

మహబూబాబాద్,డిసెంబర్15,(ప్రభాతవార్త)

టెక్నికల్ విభాగంలో కోర్సులు పూర్తి చేసిన వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ, లేదా హోటల్ పరిశ్రమలో ఫుడ్, బెవరేజెస్ సర్వీస్ చేసిన అనుభవం కలిగి ఉండి పాస్‌పోర్టు ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగసంస్థ అయిన 'తెలంగాణ మ్యాన్ పవర్ కంపెనీ' హైద్రాబాద్ వారి ద్వారా జపాన్‌లో నెలకు 1లక్ష నుండి 1.5లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్‌కమ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు డిసెంబర్ 16న హన్మకొండలోని ములుగురోడ్డులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ సెంటర్‌లో జరిగే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు 22నుండి 27సంవత్సరాల వయసు ఉన్నవారు తమ లేటెస్ట్ బయెడెటా, సంబందిత డాక్యు మెంట్లతో హాజరుకావాలని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు జపానీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలను అందించబడుతాయన్నారు. పూర్తి వివరాలకు 7893566493, 9849639539, 9100798204 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పేదల గుడిసెలు తొలగిస్తే పోరాటం ఆగదు

-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్15,(ప్రభాతవార్త)

పేదల గుడిసెలు తొలగిస్తే మా పోరాటం ఆగదని పేదలకు ఇళ్లు, ఇంటిస్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందని సిపిఎం పార్టీ కేంద్రకమిటీ నాయకులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం పేదలు వేసుకున్న గుడిసెలను భూపోరాట కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన



సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 255/1లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, మున్సి పాలిటి అధికారులు ముకుమ్మడిగా దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పేదల పట్ల అధికారుల తీరు మారలేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే అక్రమదారులు ఆక్రమించిన ప్రభుత్వభూమిని స్వాదీనం చేసుకొని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.గుడిసెలు తొలగించి కేసులు పెట్టినంతమాత్రాన మా పోరాటం ఆగదని ప్రజలకు భూమి దక్కేవరకు ఎర్రజెండ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్జపు సోమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అలువాల వీరన్న, బానోత్ వెంకన్న, బుర్గుల లక్ష్మణ్, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేను హీరోని కాదులో పాల్గొన్న ప్రణయ్ జైన్

గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):

హైదరాబాద్ మియాపూర్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన కళాశాల టెక్నికల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసి కార్యక్రమంలో గార్లవాసి సోషలైజ్డ్ సొసైటీ సర్వేంట్ ప్రతినిధి గోదా ప్రణయ్‌జైన్ కార్యక్రమానికి అతిధిగా పాల్గొని సమాజం గుర్చి, విలువల గుర్చి తగు సూచనలతో మాట్లాడి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తాను సమాజంలో చేస్తున్న సామాజిక సేవ, కృషిని గుర్తించి కళాశాల యాజమాన్యం వారు నిర్వహించిన నేను హీరోనికాదు కార్యక్రమానికి వ్యక్త అతిధిగా ఆహ్వానించారని తెలిపారు. యువతరానికి సమాజం పట్ల మనం నేర్పుకోవాల్సి న విధివిధానాలు, నడుచుకోవాల్సి న నడవడి, భవిష్యత్ తరాలకు మనము ఎలా ఉపయోగ పడాలో తదితర అంశాలను,



అనుభవాలను కళాశాల యువతి, యువకులతో పంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం ప్రణయ్‌జైన్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటో అందించారు.

## తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):

తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాళోత్ శాంతికుమార్, భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంకు సేవక్స్, ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పోస్టల్ కార్యాలయం ఆవరణంలో తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి నాల్గవ రోజుకు చేరుకుంది. ఈశిభిరాన్ని మండలపార్టి ఆద్వర్యంలో సందర్శించి సంఘీబావంతో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పోస్టల్ ఉద్యోగుల పనివేళలు 8గంటలుగా నిర్ణయించి, పెన్షన్, కమలేష్ చంద్ర కమిటి సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. . డిపార్టుమెంటు సిబ్బందితో సమానంగా జిడిఎస్ లకు గ్రాట్యూవిటి పెంచాలని, జీడిఎస్ కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్టాఫీసులకు కల్పించాలన్నారు. 12, 24, 36, సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్ధిక ఉన్నతి కల్పించాలని



వారు డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 50వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు భూక్య ఫూల్‌సింగ్, లకావత్ శ్రీనునాయక్, వీరన్న, తదితరులున్నారు. నిరవధిక సమ్మెలో జిడిఎస్‌లు జమీలా, అనూష్, అరుణ్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ భూములను కాపాడాలి



మరిపెడ,డిసెంబర్15,(ప్రభాతవార్త)

మున్సి పాలిటికేంద్రంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం తహశీల్దారుకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పౌరసరఫరాల సంస్థకు కేటాయించిన గోదాం భూమి అన్యాక్రాంతమైందని దానిని స్వాదీన పర్చుకోవాలన్నారు. మండలకేంద్రంలో 2007లో సర్వేనెంబర్ 295/2 పౌరసరఫరాల సంస్థకు ఏకరం రెండు గుంటల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. దీనిని కొంతమంది దళారులు ఆక్రమించుకొని ప్రహరి కూడా నిర్మించారన్నారు. ఇట్టి భూమి హద్దులు నిర్ణయించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అన్యాక్రాంతమైన భూమిని స్వాదీనం చేసుకొని పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎం.డి అబ్దుల్ రషీద్, యాకన్న, దయాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిసిసి పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్15,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ జిల్లాలోని టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ డ్రాయింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్స్, 2టైలరింగ్ ఎంబ్రాయిడ్ లోయర్, హయ్యర్‌గ్రేడ్స్ పరీక్షలు రాయబోయే అభ్యర్థులకు ఫిబ్రవరి2024లో జరిగే టెక్నికల్ కోర్సు పరీక్షలకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్ గ్రేడ్ పరీక్షలకు 7వ తరగతి ఉత్తీర్ణత సాదించి ఉండాలని, హయ్యర్‌గ్రేడ్ పరీక్షలకు సంబందిత కోర్సులలో లోయర్‌గ్రేడ్‌నఉత్తీర్ణత సాదించాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.గౌ.ఇన్‌లో ఈనెల 29లోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములు నెం.9849761012నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

### రామచంద్రునాయక్‌కు ప్రభుత్వ విప్ పదవి పట్ల హర్షం



కురవి,డిసెంబర్15,(ప్రభాతవార్త)

ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు ప్రభుత్వ విప్ పదవి రావడం పట్ల కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి శరవేగంగా బాటలు పడుతాయన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, వీరభద్రగౌడ్, నారాయణ రాజేందర్‌కుమార్, వీరభద్రం, వీరన్న, చిన్నం గణేష్, తరాల వీరన్న, ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలసిన ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్,డిసెంబర్15,(ప్రభాతవార్త)

ఇటీవల రాష్ట్ర ఐటి, పరిశ్రమ, వాణిజ్యం శాసనసభ వ్యవహారాల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును శుక్రవారం

# అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు,డిసెంబర్ 15,(ప్రభాతవార్త)**

అన్నదానం మహాదానమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ నేత హనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువజన నేత తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో కేక్‌కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు.ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని,ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం,దైవత్వమని తెలిపారు.అన్నదానం,రక్తదానం రెండు గొప్ప దానాలని,అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని,రక్తదానం సాటి మనిషి ప్రాణాలు కాపాడుతుందన్నారు.సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను ఝాన్సీ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కౌన్సిలర్లు భూసాని రాము,నర్సూటి గజానంద్, మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి,అశోక్ రెడ్డి, కొమురయ్య, ధరావత్ సోమన్న, జలకం శ్రీనివాస్, విజయ పాల్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్,వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్, నర్సయ్య, ముదసాని సురేష్, శ్రీనివాస చారి,రవి నాయక్, రాయపల్లి రాజు, ప్రహ్లాదర్, లక్ష్మణ్,సురేందర్,తండా రవి, లింగన్న గౌడ్,బిక్షం నాయక్,మనోహర్,రాజేష్ యాదవ్, భరత్, హరికృష్ణ,అభిరామ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో బస్‌డిపో అధికారికి వినతి

**జనగామ రూరల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త :**



జనగామలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జనగామ బస్‌డిపో అధికారికి వినతిపత్రం అందచేశారు. శుక్రవారం ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు జనగామకు చదువుకోవడానికి సుమారు నాలుగు కిలోమీటర్లు కాలినడకన వచ్చి బస్సులు ఎక్కుతున్నారని తెలిపారు. విద్యార్థులలో సుమారు 20 నుంచి 25మంది అమ్మాయిలు ప్రతీరోజు సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి 7.30 అవుతుందని, అమ్మాయిలు మెయిన్‌రోడ్డునుంచి ఊర్లోకి వెళ్లడానికి మార్గమధ్యంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులు, గ్రామ ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించి బస్సుసౌకర్యం కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి నితీష్, ఉదయ్‌భాను తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిని పరామర్శించిన పెద్ది

**దేవరుప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పుల యాదగిరి తండ్రి పిచ్చయ్య మరణించగా విషయం తెలుసుకున్న మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సీనియర్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి గ్రామపార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్యతో కలిసి పిచ్చయ్య భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో రెడ్డిరాజుల రమేష్, చల్మారెడ్డి, ఐలయ్య,యాకస్వామి, అనిల్, యాకన్న, ప్రకాష్, రాములు, బాబు, నరసింహ, జోగుయాదగిరి, అనిల్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త :**

రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. యూకే అగ్రిసీడ్స్ పేరుతో వరంగల్ జిల్లా రెడ్లవాడకు చెందిన గొలుసు నర్సయ్య, కరీంనగర్ జిల్లా కేశపట్నం మండలం కన్నాపూర్‌కుచెందిన నక్కగట్టు సాగర్ అనే వ్యక్తులు మండలంలోని బొంతగట్టు నాగారంలో గత ఏప్రిల్ నెలలో గ్రామానికిచెందిన ఐరుమళ్ల కనకరాజు అనే వ్యక్తిని ఏజెంటుగా ఏర్పాటు చేసుకుని 23మంది రైతుల వద్ద సుమారు వంద టన్నుల వరిధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఈ ధాన్యంకు సంబంధించిన రూ.22.50లక్షలు రైతులకు ఇవ్వాల్సి ఉండగా రూ.3.50లక్షలు రైతులకు ఇచ్చారని మిగతా డబ్బులను రైతులకు ఇవ్వకుండా మభ్యపెడుతుండగా ఏజెంట్ ఐరుమళ్ల కనకరాజు అక్టోబర్ నెలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు నవంబరులో నక్కగట్టు సాగర్‌ను అరెస్టు చేయగా అప్పటి నుంచి గొలుసు నర్సయ్య పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతుండడంతో పక్కా సమాచారం మేరకు హైదరాబాద్‌లోని అతని ఇంటివద్ద అదుపులోకి తీసుకుని నర్సయ్యను విచారించగా రైతులవద్ద కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు విక్రయించి వచ్చిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నామని చెప్పడంతో నక్కగట్టు సాగర్, గొలుసు నర్సయ్యలపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. గుర్తుతెలియని కంపెనీలకు ధాన్యంను రైతులు విక్రయించి మోసపోవద్దని ఎస్ఐ తెలిపారు.

## క్షుద్రపూజల ఆనవాళ్ళతో భయాందోళనలో ప్రజలు

**గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో క్షుద్రపూజల ఆనవాళ్ళ నడిరోడ్డుపై ప్రత్యక్షం కావడంతో మండల కేంద్ర ప్రజలు భయాందోళనలకు గురైనారు. క్షుద్రపూజలకు సంబంధించిన పసుపు, కుంకుమ, జీడిగింజలు, నిమ్మకాయలు, ఎరుపురంగు గుడ్డలు, బొమ్మ, కొబ్బరికాయలు, నాలుగురోడ్ల కూడలిలో శుక్రవారం ఉదయాన్నే ప్రత్యక్షం కావడంతో సమీపప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గురువారం మధ్యరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసి ఉంటారని స్థానిక ప్రజలు వాపోయారు. ఈవిషయమై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

## నాల్గవ రోజుకు చేరిన తపాల ఉద్యోగుల సమ్మె

**భూపాలపల్లి, డిసెంబర్15, (ప్రభాతవార్త)**

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాల్గవ రోజుకు చేరింది. గత నాలుగు రోజులుగా చేపట్టిన సమ్మెతో తపాల కార్యాలయాల్లో తపాల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. భూపాలపల్లి పట్టణంలోని ఉప తపాల కార్యాలయంలో గ్రామీణ తపాల ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు గోగు లక్ష్మినారాయణ మాట్లాడుతూ రోజుకు 4 గంటల కన్నా 8 గంటల పాటు పనిచేస్తున్న కనీస వేతనాలు అమలు జరగటం లేదని గ్రామీణ తపాల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇచ్చే వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాకపోవటంతో గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం సమస్యలను పట్టించుకోవటం లేదని వాపోయారు. పెన్షన్ పెంపుతో పాటు కమలేష్‌చంద్ర కమిటీని అమలు చేయాలని గత కొంత కాలంగా ఉద్యోగులు పట్టుబడుతున్నామని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా వేయిటేజి, ఇంక్రిమెంట్, 12, 24, 36 సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సురెన్స్ కవరేజి 5 లక్షలకు పెంచాలని, డిపార్ట్‌మెంట్ స్టాఫ్‌తో సమానంగా జీడీఎస్‌లకు గ్రాట్యూటీ పెంచాలని గ్రామీణ తపాల ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.



## కొనసాగుతున్న డాక్ సేవక్స్ నిరవధిక సమ్మె

**జనగామ టౌన్, డిసెంబరు 15 (ప్రభాతవార్త :**



డాక్ సేవక్స్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని హెడ్‌పోస్టాఫీసు వద్ద టెంట్ వేసి విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈసమ్మె బీపీఎం నెల్లుట్ల, గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జనగామ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాల్గవ రోజు కొనసాగింది. సమ్మెలో జనగామ జిల్లా డాక్‌సేవక్స్‌లు మొత్తం పన్నెండుమంది పాల్గొనగా నర్సయ్య మాట్లాడుతూ 8గంటల పని, పెన్షన్‌తోసహా అన్నిప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగులకు 12, 24,36సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సురెన్స్, గ్రాట్యుటీనీ ఐదులక్షల రూపాయలకు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

**తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జగ్గయ్యపేటకు చెందిన జల్తారి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 2008-09సంవత్సరం టెన్త్ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు, రామకృష్ణ, వేణు, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో షీ టీంను సంప్రదించాలి



**గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

మహిళలు, బాలికలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వస్తే మౌనంగా భరించకుండా, భయపడకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని తద్వారా వారి సమస్యలను పరిష్కరించుకోవాలని మానుకోట షీటీం ఎస్ఐ సునంద సూచించారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం షీ టీంపై అవగాహన కలిగిస్తూ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించాలని, అవసరమైన ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకొని వ్యవహరించాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా హరాష్‌మెంట్, వేధవింపులు ఎదురైనా, సైబర్ క్రైంకు గురైనా కూడా వెంటనే షీటీంను సంప్రదించాలన్నారు. మానవ అక్రమ రవాణా, విమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ సేవల గురించి వివరించారు. బాలికలు, యువతులు తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఎం సాయిబాబా, రవీందర్‌రెడ్డి, ఎఎస్ఐ ఆనందం, శ్యాంసుందర్, హెచ్‌సి రవీందర్‌రెడ్డి, బ్లూకోట్ పిసిలు ఐలయ్య, నవీన్, షీటీం పిసిలు రమేష్, పార్వతి, ఊర్మిళ, భరోసా లాయర్ సావిత్రి పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగులకు సంఘాభావం తెలిపిన ఐఎఫ్‌టీయూ నాయకులు



**కొత్తగూడ డిసెంబర్ 15 ప్రభాతవార్త**

తపాల ఉద్యోగుల సమ్మె నేటి కి 4 వరోజు చేరుకోవడంతో శక్రవారం ఐఎఫ్‌టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు సంఘీభావం తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం నురవేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగుల మిద కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ నాయకులు వజ్జ సమ్మక్క, బూర్క బుచ్చిరాములు, తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణి కోసం ఎదురుచూపులు

**కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ప్రభుత్వ పరంగా గొర్రెల పంపణి కార్యక్రమం కొరకు మండలంలోని గొల్ల, కురుమ కుటుంబాల వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల యూనిట్ల కొరకు డబ్బులు చెల్లించి ఎదురు చూస్తున్న తాము ఎలాంటి పరిస్థిని ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అర్హులుగా గుర్తించిన యాదవులు గొర్రెల యూనిట్ల లబ్ది పొందేందుకు రూ.43700 వాటా ధనంగా చెల్లించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రభుత్వంలో ఆ పథకం కొనసాగిస్తారా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ గొర్రెల యూనిట్ల పంపిణి లేకుంటే తమ డబ్బులు తమకు ఇస్తారా లేదా అని ఎవరికి వారు ఆందోళన చెందుతున్నారు. అయితే అప్పులు తెచ్చి తాము వాటాధనం చెల్లించామని, వెంటనే తమకు గొ ర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని మండలానికి చెందిన యాదవ కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## ఇసుక లారీలను అడ్డుకున్న వీణవంక గ్రామస్థులు..



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని కొండపాక, మల్లారెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల మానేరు నది ప్రభుత్వ ఇసుక రీచుల నుండి నిత్యం వందలాది లారీలు వీణవంక మండల కేంద్రం నుండి రూట్ మ్యాప్ లేకున్నా వీణవంక నుండి హైదరాబాద్, సిద్ధిపేట, వరంగల్ ప్రాంతాలకు తరలిపోతుండడంతో రోడ్లు ధ్వంసంతో పాటు దుమ్ము, దూలీతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు హెచ్చరించిన శుక్రవారం ఇదే దారీ నుండి వెళ్తున్న లారీలను అడ్డుకుని ధర్నా, రాస్తారోకో కి దిగారు. దీంతో సమాచారం అందుకున్న ఎస్ఐ ఆసిఫ్ ధర్నా స్థలానికి చేరుకుని ఇసుక కాంట్రాక్టర్లతో దుమ్ము నివారణతో పాటు రోడ్లు మరమ్మత్తులపై మాట్లాడి గ్రామస్థులతో ధర్నా విరమింపజేశారు.

# జిడిఎస్‌ల పట్ల నిర్లక్ష్యవైఖరిని విడనాడాలి



**గంగారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వెంటనే విడనాడాలని గంగారం మండలానికి చెందిన జిడిఎస్ ఉద్యోగులు డిమాండ్ చేసారు. తమ డిమాండ్ల పరిష్కారం కొరకు చేపట్టిన నిరవధిక సమ్మె శు క్రవారం నాటికి ఐదవ రోజుకు చేరుకోగా సమ్మెలో పాలొ న్న గంగారం జిడిఎస్ ఉద్యోగులు విలే కరులతో మాట్లాడారు. న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ పట్టింపులేని ధోరణి కారణంగానే నేడు జిడిఎస్ ఉద్యోగులు సమె మ్మబాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించ బోమన్నారు. ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో శిరీష్‌కుమార్, రవికుమార్, లక్ష్మీనారాయణ, నర్సింహారావు, స్రవంతి, సునిల్, రామక్క, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మంత్రి సీతక్కను కలిసిన సిడిపిఓ



**గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూర్యసీతక్కను గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్‌అజీ ్మ తన సిబ్బందితోపాటు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ సెక్రటరియేట్‌లోని మంత్రి ఛాంబర్‌లో సీతీక్కను కలిసిన వీరు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సిడిపిఓతో పాటు అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ ప్రతినిధులు తిరుపతమ్మ, రఫియాబేగం, మంజుల, పద్మ ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నాగరాజు



**గూడూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ గూడూరు పట్టణ అధ్యక్షుడిగా వడ్డెరగూడెం గ్రామానికి చెందిన వల్లెపు నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన హెచ్చు మనోజ్‌లు నియామకమయ్యారు. ఈమేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి జారీ చేసిన నియామక పత్రాలను శుక్రవారం యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు వారికి అందజేసారు. తమ నియామకం పట్ల నాగరాజు, మనోజ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, శివరాత్రి సంపత్, అర్రెం వీరస్వామి, ఎండి రసూల్, హెచ్చు శివకృష్ణ, ఎలమందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో మినీ క్రిస్మస్ వేడుక

**కేసముద్రం, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కేసముద్రంలోని పెద్దయ్ చెరువు ప్రాంగణంలో ఆమెన్ విక్టరీ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న రక్షణ సువార్త మహోత్సవంలో శుక్ర వారం మినీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జననం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కృప మినిస్ట్రీ నిర్వాహకులు పాస్టర్ మాథ్యూస్, జాన్ మైబు, విక్టర్‌పాల్, పిల్లి కుమారస్వామి, ప్రభుజీవన్, సురేష్, మహేందర్, సుధాకర్, భట్టు శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, డిఆర్‌డిఓ సంపత్‌రావు, డిఎంహెచ్‌ఓ





వెంకటరమణ, డిసిపి రవీందర్, దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి నర్సక్క తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో అందరితో పాటు కాకుండా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడో శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలు, ఎకనామికల్ సపోర్టు స్కీములు ఉన్నాయని, బిజినెస్ పరంగా అవగాహన కలిగిన వారు దరఖాస్తు చేసినట్టు అయితే బిజినెస్ పరంగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. జిల్లాలో ప్రతినెల 6కోట్ల 19 లక్షలు వెచ్చించి 15వేల 424 మంది దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తు న్నామన్నారు. ముఖ్యంగా సదరం సర్టిఫికెట్ల మంజూరీలో భాగంగా ఎంజీఎంలో జరిగిన అవకతవకలపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో ఉద్యోగులుగా ఉన్న దివ్యాంగుల ఆత్మాభిమానం దెబ్బ తినకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా అధికారులు, తోటి ఉద్యోగస్తులపై ఉందని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని అసెంబ్లీ ఎలక్షన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో వారిచే విధులు నిర్వహించడం జరిగిందని వారు చాలా నిబద్ధతో విధులు నిర్వర్తించా రని, అందుకు వారిని అభినందించారు.



దివ్యాంగుల చట్టం 2016ను ఖచ్చితంగా అమలు చేయాలని దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి కోరారు. క్రీడల్లో గెలుపొందిన 77 మందికి సర్టిఫికెట్స్‌తో పాటు మెమెంటో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ మెంబర్లు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి



నడికూడ, ఖిలావరంగల్ మండలాల తహసీ ల్దార్‌లతో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నిక సంఘం ఓటర్ల జాబితా ముసాయిదా షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 5లక్షల 8వేల 124 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. పరకాల నియోజకవర్గంలో 221436 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ ద్వారా ఒకే మాదిరిగా ఉన్న ఓటర్ల ఫోటోలను గుర్తించి తొలగించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని, చనిపోయిన ఓటర్లను గుర్తించి ఓటర్ల జాబితా నుండి తొలగించి సమగ్రమైన జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు జగన్మోహన్‌రెడ్డి, రాజ్‌కుమార్, నాగరాజు, జ్యోతి, వరలక్ష్మీదేవి, సురేష్‌కుమార్, రియాజ్, సుభాషిణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగుతున్న విభిన్న రంగాల్లో దివ్యాంగులు

ప్రభాతవార్త- సుబేదారి:

శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని దివ్యాంగులకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించగా బహుమతులు, ప్రశంసాపత్రాల ప్రధానోత్సవం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కారన్క్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జీవితంలో అనేక సవాళ్లు ఎదుర వుతుంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్నారు. మనో సంకల్పం ముందు శారీరక అవరోధం కానీ కాదని, సంకల్ప సిద్ధి, మనోధైర్యమే విజయం సాధించాలని పేర్కొన్నారు. దివ్యాంగులు జీవితంలో అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థయిర్యంతో ఎల్లప్పుడు ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని దివ్యాంగులు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు.



ఆకట్టుకున్న చిన్నారులు....

పలువురు చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పలు సినీ గీతాలకు, నృత్యాలు చేసి అందరిచేత అభినందనలు అందుకున్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు, దేవుళ్ల చిత్రంలోని మీ ప్రేమ కోరే చిన్నారులం, అదేవిధంగా దేవత చిత్రంలోని వెల్లువచ్చే గోదారమ్మ తదితర సినీగీతాలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ఇట్టి చిన్నారులకు పలు పురస్కారాలు, బహుమతులు అందించి ప్రశంసించారు.

# కలెక్టర్‌ను కలిసిన నూతన సీఎండి

ప్రభాతవార్త- సుబేదారి:



టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండిగా నియమితు లైన కే.వరుణ్‌రెడ్డి శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాద పూర్వ కంగా కలిశారు. హనుమ కొండలోని మున్సిపల్ కమీషనర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీఎండి వరుణ్‌రెడ్డికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లా ఆస్పత్రి, ఎంసీహెచ్, జఫర్‌గఢ్, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, బచ్చన్నపేట ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పక్కాగా నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలని అందుకు వైద్యసిబ్బంది గ్రామ, వార్డుస్థాయిలలో పక్కా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో షెడ్యూల్ ప్రకారం వైద్య తరగతులు నిర్వహించి కళాశాలలో కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అత్యాధునిక వైద్యసౌకర్యాలు కల్పించినందుకు ప్రజలకు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు తీసుకొనుటకు చర్యలు





తీసుకోవాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతర వైద్యసేవలు అందించాలని వైద్యసిబ్బందిని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, కమ్యూనిటి ఏరియా ఆస్పత్రి డాక్టర్ పి.సుగుణాకర్‌రాజు, డాక్టర్ అనురాధ, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సుధీర్, డాక్టర్ మల్లికార్జున్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కరుణాకర్‌రాజు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:

రెవిన్యూ, హౌసింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ, హౌసింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్న తరుణంలో ఆయన ఛాంబర్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు టిపిసిసి కార్యదర్శి ఈవి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

